సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 6 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 107
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం పంచమి రా.2.46, హస్త రా.2.05, వర్జ్యం ఉ.9.41 నుంచి 11.22 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.50 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.36 నుంచి 1.21 వరకు

## హస్తం పార్టీకి నో విజన్, నో ప్లాన్

# నో ఐడియా

● వికసిత్ భారత్ లక్ష్యంగా 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు ● కాంగ్రెస్ రైతుల్ని మోసం చేసింది ● చిన్నాకారు రైతుల గురించి పట్టని పార్టీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు ● దేశ అత్యున్నత పదవిని విపక్షాలు అవమానించిన విపక్షాలు ● రాజ్యసభలో ప్రధాని మోడీ ఫైరీ స్పీచ్



బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. భారత ఆర్థిక వ్యవస్థ, ఇటీవల పలు దేశాలతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్స్ గురించి సభకు వివరించారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య సభలో ప్రధాని ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి నిరసనగా విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విపక్షాలకు అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పాలనలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని చెప్పారు. రాజ్యసభలో చర్చ జరిగే సమయంలో విపక్షాలు హుందాగా ఉండాలని, కానీ వారు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని వెల్లడించారు.

వివరాలు-6లో

## కేంద్రంకు కేసీఆర్‌ను అరెస్ట్ చేసే

# దమ్ముందా?

● బతుకమ్మ చీరల వ్యవహారంలోనూ బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది ● బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ ● రాష్ట్రానికి బీజేపీ చేసింది కూడా ఏం లేదు ● చొప్పదండి బహిరంగ సభలో సీఎం రేవంత్ విమర్శ ● మా అభివృద్ధిపై అనుమానం ఉంటే ఎల్బీ స్టేడియానికి రావాలని పిలుపు

మున్సిపోల్స్ ముగిసేలోపు కేసీఆర్ను అరెస్ట్ చేసే దమ్ముందా? అని కేంద్ర బీజేపీ మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.'ప్రజా పాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం పుట్టారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. నిలువునా దోచుకున్నారని ఆరోపించారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులు అందరినీ ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు.



వివరాలు-3లో

## భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు

తొలి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం సిద్ధమైందని పీయూశ్ గోయల్ ప్రకటన



6 లో

## మోడీపై దాడికి ప్లాన్!

● ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు విపక్షం పథక రచన ● ప్రశ్నోత్తరాల సమయంలో వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టిప విపక్ష సభ్యులు



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమెరికా 'ఫోర్జ్'కు

# భారత్ మద్దతు

● మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తర్వాతే ట్రేడ్ డీల్ ● కొన్ని దేశాల అదుపులోనే రేర్ ఎర్త్ మినరల్స్ ఉండటం రిస్క్ ● భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



6 లో

అరుదైన ఖనిజ నిక్షేపాలకు సంబంధించి అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత మద్దతు ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ వెల్లడించారు. ఇటీవలే ఖరారైన భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రస్తుతం ఇరుపక్షాలు తుది మెరుగులు దిద్దుతున్నాయని ఆయన తెలిపారు.

## ఉపాధి హామీని

# కొనసాగిస్తాం

మహాత్మా గాంధీ ఏం పాపం చేశారని ఉపాధి హామీ పథకం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలగించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. గురువారం సాయంత్రం చెన్నై నగరంలో ఉపాధి హామీ పథకం నిబంధనలు మార్పు, ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



2 లో

● మహాత్మా గాంధీ ఏ పాపం చేశారని ఉపాధి పథకంలో ఆయన పేరు తొలగించారు ● యూపీఏ తెచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి పథకం ఓ నిశ్శబ్ద విప్లవం ● ఉపాధి హామీ పథకాన్ని తిరిగి తెచ్చే వరకు కొట్లాడి కాంగ్రెస్ శ్రేణులు పోరాడుతాయి ● బలమైన బ్రిటిష్ పాలకులు గాంధీని ముట్టుకోలేక పోయారు ● కానీ దేశానికి చెందిన మతతత్వ శక్తులు ఆయన్ని కాల్చి చంపాయి ● చెన్నై బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని

# గెలిపించాలి



2 లో

● బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం● బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే ● అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి ● మంత్రి పొన్నం

అధికార పార్టీ అభ్యర్థలను గెలిపిస్తే అభివృద్ది మరింత సాధ్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




దాడుల నుంచి రక్షించుకునేందుకట !

## వ్యవసాయ విద్యకు

# రేవంత్ సర్కార్ బాటలు

● ప్రతి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కళాశాల స్థాపనకు నిర్ణయం ● నేడు నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాలకు సిఎం శంకుస్థాపన ● వ్యవసాయ విద్య విస్తరణలో తనదైన ముద్ర వేస్తున్న మంత్రి తుమ్మల

వ్యవసాయ విద్య విస్తరణలో భాగంగా రేపు నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాల కు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యను మరింత విస్తరించి, రైతు సంక్షేమం-- వ్యవసాయ అభివృద్ధికి బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని సుద్దపల్లి మరియు నడపల్లి గ్రామాల పరిధిలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్లోని సర్వే నంబర్లు 265/1, 277 మరియు 334లో మొత్తం 120 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక వ్యవసాయ కళాశాల నిర్మించనున్నారు.



2 లో

## ఓబీసీల సంక్షేమం గాలికేనా?

● దేశంలో బీసీలు 56 శాతానికిపైమాటే ● ప్రత్యేక బడ్జెట్ లేదూ.. మంత్రిత్వ శాఖ లేదు ● కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి ● పార్లమెంటులో బీసీ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్

దేశంలో ఓబీసీల సంక్షేమం గాలికేనా.. అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు, దేశంలో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక బడ్జెట్టూ లేదూ..మంత్రిత్వ శాఖ లేదని పేర్కొన్నరు. గురువారం రాజ్యసభలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. కేంద్ర స్థాయిలో ఓబీసీ ల సంక్షేమాన్ని చూసేందుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదు, దేశంలో జనాభాలో 56% మంది ఉన్నారు.



7 లో

## గ్రూప్ -1 నియామకాలపై సింగిల్ జడ్జి తీర్పు రద్దు

● ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టు సీజే ధర్మాసనం ఊరట ● మెయిన్స్ జవాబు పత్రాలు మళ్లీ మూల్యాంకనం చేయాలన్న సింగిల్ జడ్జి ● సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థుల అప్పీలుపై ధర్మాసనం తీర్పు



7 లో

## బొగ్గు గనిలో

# పేలుడు



6 లో

● మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు ● ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి ● మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం ● ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

# ఉపాధిహామీని కొనసాగించేవరకు పోరాడుతాం

●మహాత్మా గాంధీ ఏ పాపం చేశారని ఉపాధి పథకంలో ఆయన పేరు తొలగించారు ●యూపీఏ తెచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి పథకం ఓ నిశ్శబ్ద విప్లవం ●ఉపాధి హామీ పథకాన్ని తిరిగి తెచ్చే వరకు కొట్లాడి కాంగ్రెస్ శ్రేణులు పోరాడుతాయి ●బలమైన బ్రిటీష్ పాలకులు గాంధీని ముట్టుకోలేకపోయారు ●కానీ దేశానికి చెందిన మతతత్వ శక్తులు ఆయన్ని కాల్చి చంపాయి ●చెన్నై బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :మహాత్మా గాంధీ ఏం పాపం చేశారని ఉపాధి హామీ పథకం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలగించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. గురువారం సాయంత్రం చెన్నై నగరంలో ఉపాధి హామీ పథకం నిబంధనలు మార్పు, ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి ఆ పథకం కనిపించకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది, ఈ చట్టంలో మహాత్మా గాంధీని పేరు తొలగించడమే కాదు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ గ్యారంటీ కల్పించాలన్న ఆత్మను సైతం తొలగించారని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఏం పాపం చేశారని ఉపాధి హామీ పథకంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ప్రతి వ్యవసాయ సీజన్లో 50 పైసల కూలీ ధరల పెరుగుదల కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ఆందోళనలు, పోలీసు లాఠీచార్జీలు, రక్తపాతం జరిగేవి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ దారుణమైన పరిస్థితులను పారద్రోలాలన్న మానవీయకోణంతో యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల కోసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఈ దేశంలో తీసుకువచ్చారని తెలిపారు. చిన్న రక్తపాతం, ఎలాంటి ఆందోళనలు లేకుండా కూలీలకు 100 రోజుల పని గ్యారంటీ కల్పిస్తూ, ఉపాధి అనేది వ్యవసాయ కార్మికుల హక్కు అని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం దేశంలోని కోట్లాది వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఒక నిశ్శబ్ద విప్లవం అని వర్ణించారు. ఈ గొప్ప పథకం వ్యవసాయ కార్మికుల జీవితాలకు ఓ అర్థం తీసుకువచ్చింది, ఉన్న ఊరిలోనే సంపాదిస్తూ ఆత్మగౌరవంతో వ్యవసాయ కూలీలు జీవించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి పథకం తోడ్పడిందని తెలిపారు. ఇంతటి గొప్ప పథకాన్ని కనుమరుగు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి పథకంలో అనేక మార్పులు తీసుకువచ్చింది, చివరకు దేశ ప్రజలు మహాత్మునిగా పిలుచుకునే గాంధీ పేరును సైతం తొలగించిందని తెలిపారు.ఏ సి సి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ల పిలుపుమేరకు కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

# వ్యవసాయ విద్యకు రేవంత్ సర్కార్ బాటలు



● ప్రతి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కళాశాల స్థాపనకు నిర్ణయం ●నేడు నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాలకు సిఎం శంకుస్థాపన ● వ్యవసాయ విద్య విస్తరణలో తనదైన ముద్ర వేస్తున్న మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయ విద్య విస్తరణలో భాగంగా రేపు నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాల కు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యను మరింత విస్తరించి, రైతు సంక్షేమం--వ్యవసాయ అభివృద్ధికి బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని సుద్దపల్లి మరియు నడపల్లి గ్రామాల పరిధిలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్లోని సర్వే నంబర్లు 265/1, 277 మరియు 334లో మొత్తం 120 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక వ్యవసాయ కళాశాల నిర్మించనున్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు, పరిశోధన, శిక్షణ మరియు రైతు సేవలను ఒకేచోట అందించేందుకు ఈ కళాశాల రూపుదిద్దుకోనుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పడనున్న ఈ కళాశాల రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక ముఖ్య మైలురాయిగా నిలవనుంది. విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ విద్య అందించడంతో పాటు రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయని మంత్రి తుమ్మల గారు తెలిపారు. ఈ వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ముఖ్య సౌకర్యాలు ఇలా ఉన్నాయి. 5 ఎకరాలలో ఆధునిక అకడమిక్ బ్లాక్ మరియు పరిపాలన భవనాలు, 2 ఎకరాలలో అత్యాధునిక 10 ప్రయోగశాలలు, 2 ఎకరాలలో 1000 మంది విద్యార్థులకు వసతి కలిగిన హాస్టళ్లు ఒక ఎకరంలో లైబ్రరీ 50 ఎకరాలలో విస్తృత పరిశోధన ఫార్ములు మరియు సీడ్ ఫార్ము అలాగే 20 ఎకరాలలో విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణ కోసం ప్రత్యేక ఫార్ము, 10 ఎకరాలలో మోడల్ ఫార్మ్ మరియు రైతు శిక్షణ బ్లాక్, 10 ఎకరాలలో సైన్స్ మ్యూజియం, బొటానికల్ గార్డెన్ , 8 ఎకరాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు ఇండోర్ స్టేడియం, 3 ఎకరాలలో ఆడిటోరియం, గ్యాలరీ మరియు సెమినార్ హాళ్లు , 3 ఎకరాలలో అధ్యాపకులు మరియు సిబ్బందికి నివాస వసతులు, 1 ఎకరంలో ఆరోగ్య కేంద్రం మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో ఏర్పాటవడంతో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ, ఆధునిక పరిశోధన, రైతులకు ప్రత్యక్ష శిక్షణ మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కళాశాల ద్వారా ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత స్థాయి వ్యవసాయ విద్య అందుబాటులోకి రానుండగా, రైతులకు నూతన పంట విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాల అభివృద్ధి మరియు సాగు విధానాలపై శిక్షణలు అందించి వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు దోహదం చేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఆధునీకరించడం, యువతను వ్యవసాయ రంగంలో ఆకర్షించడం మరియు రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణాన్ని చేపట్టిందని, ప్రతి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి నేడు నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఈ ప్రతిష్ఠాత్మక వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేసి, రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి మరో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నారని మంత్రి తుమ్మల వెల్లడించారు. వ్యవసాయ రంగంలో విశేష అనుభవంతో ఆధునిక సాగు పద్ధతులతో మార్గదర్శి గా నిలిచిన మంత్రి తుమ్మల వ్యవసాయ విద్యకు మూడు దశాబ్దాల క్రితమే బాటలు వేశారు.అశ్వరావు పేట లో వ్యవసాయ కళాశాల స్థాపనకు రూపకల్పన చేసిన తుమ్మల నాటి అనుభవాలతో సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ విద్య విస్తరణ ప్రాధాన్యం పై ప్రతిపాదనలు చేయగా ,వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చే రేవంత్ రెడ్డి గారు వ్యవసాయ కళాశాల స్థాపనకు సంతోషంగా ఆమోదం తెలిపారు.వ్యవసాయ కళాశాల స్థాపనలో మంత్రి తుమ్మల తనదైన ముద్ర వేస్తున్నారని వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్లు రైతు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు జరగనున్న వ్యవసాయ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి తుమ్మల కోరారు.

# 12 ఏళ్లుగా తెలంగాణను దోచుకుంటున్నారు

● టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో దోపిడి గుర్రైంది ● కాంగ్రెస్ అవినీతిని అరికట్టాల్సిన సంస్థలే దోపిడీ చేస్తున్నాయి ●కొత్త స్కామ్‌లు, కొత్త దోపిడీ చేస్తున్నారు ●బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:గత 12 ఏళ్లుగా తెలంగాణను దోచుకున్న బీఆర్ఎస్–కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి లేకుండా అప్పులే మిగిలాయని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. అంతకుముందు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనల ఫలితంగా తెలంగాణ పట్టణ ప్రాంతాలు తీవ్రమైన ఆర్థిక, పరిపాలనా పతనానికి గురయ్యాయని ఆయన తెలిపారు. ఈ రోజు ముషీరాబాద్లోని ఓ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన “12 ఇయర్స్ ఆఫ్ విరోసిన్ ఆఫ్ అర్బన్ తెలంగాణ బిఆర్ఎస్, కాంగ్రెస్” అనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తో కలిసి ఎన్. రాంచందర్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీలు, ఎమ్మెల్సీలు, మహారాష్ట్ర మంత్రి మరియు బిజెపి మున్సిపల్ ఎన్నికల తెలంగాణ ఇన్చార్జ్ ఆశిష్ షెలార్ గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బీబీ పాటిల్, బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి గారు మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420కి పైగా హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని రాంచందర్ రావు గారు విమర్శించారు. మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, వాస్తవానికి పాడైపోయిన డొక్కు బస్సులను నడుపుతూ మహిళల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందని మండిపడ్డారు. తెలంగాణలోని 123 మున్సిపాలిటీలపై మొత్తం రూ.3,600 కోట్ల అప్పులు పేరుకుపోయాయని, అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అప్పు మాత్రమే రూ.5,000 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. అభివృద్ధి కనిపించకపోయినా అప్పుల భారం మాత్రం మున్సిపల్ సంస్థలపై తీవ్రంగా మోపారని విరుచుకుపడ్డారు. అభివృద్ధి పేరుతో కాకుండా కమిషన్లు, అవినీతి, దోపిడీ, కరప్షన్ ద్వారానే పట్టణ స్థానిక సంస్థలు నడిచాయని ఆరోపించారు. ఫలితంగా పట్టణ పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమై, స్థానిక సంస్థలు చీకటిలోకి నెట్టబడ్డాయని తెలిపారు. అవినీతిని అరికట్టాల్సిన వ్యవస్థలే పూర్తిగా విఫలమయ్యాయని రాంచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏసీబీ ద్వారా 1500 మంది అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడినప్పటికీ, వారిపై సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల అవినీతి మరింత పెరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత “మార్పు” పేరుతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. గత పాలనల ఆర్థిక వైఫల్యాలను సరిదిద్దడం పక్కనపెట్టి, కేవలం ఒకే ఏడాది కాలంలోనే రూ.80,000 కోట్ల మేర కొత్త అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో కరప్షన్ అండ్ కమీషన్ల పాలన కొనసాగుతోందని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవని, అలా అయితే ఉద్యోగులకు ఎలా జీతాలు ఇవ్వాలంటూ ప్రశ్నించడం దారుణమని గుర్తుచేశారు.

అదే సమయంలో పట్టణ ప్రాంతాల్లో నేరాలు పెరగడం, నిరుద్యోగం అధికమవడం, మౌలిక వసతులు క్షీణించటం స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ కలిసి పట్టణ తెలంగాణలో ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఓ వర్గం ఓట్ల కోసం దిగజారి అపీజ్మెంట్ పాలిటిక్స్ చేస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి “ముస్లిం ఈజ్ కాంగ్రెస్ – కాంగ్రెస్ ఈజ్ ముస్లిం” అంటూ మాట్లాడటం ద్వారా కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలపై ఎంతగా ఆధారపడిందో స్పష్టంగా రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో హిందూ దేవాలయాలను కూలగొట్టడం, ఆలయాలపై దాడులు జరగడం ఆందోళనకరమని అన్నారు. ఆలయాలపై దాడులు చేసిన మతోన్మాదులను హిందువులు పట్టిస్తే, ప్రభుత్వం వారిని మానసిక రోగులుగా చిత్రీకరించి వదిలివేయడం దారుణ చర్యగా విమర్శించారు. హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇలాంటి ఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. హిందువులకు చెందిన ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను బలవంతంగా ముస్లింల కోసం గ్రేవ్యార్డులుగా మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు పాలనలో రాజకీయ నైతికత పూర్తిగా పతనమైందని, ముఖ్యంగా పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్లోకి వెళ్లడం ద్వారా ప్రజలు ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కినట్లైందని, దీని వల్ల ప్రజల విశ్వాసం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇవన్నీ



పరిణామాలు కలిసి పట్టణ తెలంగాణను అవినీతి, అప్పులు, అస్తవ్యస్త పరిపాలన వైపు నెట్టాయని, దీనికి పూర్తి బాధ్యత బీఆర్ఎస్–కాంగ్రెస్ పాలనలదేనని ఎన్. రాంచందర్ రావు గారు స్పష్టం చేశారు. అందుకే బీఆర్ఎస్ కు ఓటు వేస్తే కాంగ్రెస్ కు ఓటు వేసినట్లేనని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి, అప్పులు, పన్నుల భారం కావాలా? లేదా అభివృద్ధి, పారదర్శకత కావాలా? ప్రజలు ఆలోచించుకోవాలని తెలిపారు.

కొత్త స్కాంలు – కొత్త దోపిడీ:జిఓ నం.27 ద్వారా రూ.6.3 లక్షల కోట్ల భూముల దోపిడీ, మూసీ సుందరీకరణ పేరుతో ప్రజాధన దుర్వినియోగం, భూ లావాదేవీలు మరియు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో భారీ కమిషన్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో నిజమైన అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధించాలంటే, అలాగే తెలంగాణ భవిష్యత్తు కోసం మున్సిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేయాలని రాంచందర్ రావు గారు ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలన దోపిడీ, కరప్షన్కు కేరాఫ్గా మారిందని, భారతీయ జనతా పార్టీ మాత్రమే అభివృద్ధి, నిజాయితీ గల పాలన అందిస్తుందని అన్నారు. అందుకే నగరాలను కాపాడుకోవాలంటే, ప్రజల భవిష్యత్తును రక్షించుకోవాలంటే, మున్సిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుకే ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సేవ్ తెలంగాణ – ఓట్ ఫర్ బిజెపి అని రాంచందర్ రావు గారు ప్రజలకు పిలుపునిచ్చారు.

# చట్టం ప్రకారం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో డీజీపీ బీ.శివధర్ రెడ్డి ● పాల్గొన్న ప్రాంతాల పోలీస్ కమీషనర్లు , జిల్లాల ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికలను చట్టం ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బీ.శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికలు జరగనున్న ప్రాంతాల పోలీస్ కమీషనర్లు , జిల్లాల ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్హెచ్ఓ) లతో మాట్లాడారు. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్నగర్, మంచిర్యాల, నిజామాబాద్, నల్గొండ, రామగుండం కార్పొరేషన్ల పరిధిలోని 414 వార్డులతో పాటు, 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డుల్లో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈనెల 11వ తేదీన పోలింగ్, 13 తేదీన కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డిజిపి సూచించారు. ఏ రకమైన ఫిర్యాదులు గాని ,అవాంఛనీయ సంఘటనలు గాని జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి స్పష్టం చేశారు. నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించాలని డిజిపి పోలీస్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ లీగల్ అడ్వైజర్ రాములు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టాల గురించి సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చట్టం ప్రకారం ఓటర్లను ప్రభావితం చేయడం, ఒకరికే ఓటు వేయాలని ఒత్తిడి తీసుకురావడం లేదా నామినేషన్ వేయకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని, బాధితులపై సామాజికంగా లేదా ఆర్థికంగా బహిష్కరణలు విధిస్తే చట్టరీత్యా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేలా మద్యం పంపిణీ చేసినా, ఎక్సైజ్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కనీసం ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందనీ ,ఆయుధాల చట్టం ప్రకారం లైసెన్స్ ఆయుధాలను కలిగి ఉన్న వారు నిబంధనల మేరకు పోలీస్ స్టేషన్లలో జమ చేయాలని, లేనిపక్షంలో ఒక ఏడాది నుంచి మూడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించాలని నిబంధనలు ఉన్నాయన్నారు.

మరోవైపు ఎన్నికల ప్రచార పర్వంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుసరించాల్సిన నిబంధనల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. బహిరంగ ప్రదేశాల డిస్ఫిగర్మెంట్ చట్టం–1997ను అనుసరించి ఎవరైనా అనుమతి లేకుండా గోడలపై పోస్టర్లు అంటించినా, అశ్లీల ప్రకటనలు ప్రదర్శించినా వాటిని తొలగించడమే కాకుండా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని, ధ్వని కాలుష్యాన్ని నియంత్రించేందుకు టౌన్ న్యూసెన్స్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉందన్నారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు వాడటం చట్టరీత్యా నేరం. ప్రచార వాహనాల విషయంలోనూ మోటార్ వాహనాల చట్టం–1988 కింద అనేక ఆంక్షలు అమల్లో ఉన్నాయనీ, ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని, ఆ అనుమతి పత్రం యొక్క ఒరిజినల్ కాపీని వాహనం ముందు భాగంలో ప్రదర్శించాలన్నారు.

మతపరమైన సంస్థలు, ప్రార్థనా మందిరాలను రాజకీయ ప్రయోజనాల కోసం, పార్టీ ప్రచారాల కోసం వాడుకోవడం మతపరమైన సంస్థల దుర్వినియోగ నిరోధక చట్టం–1988 ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందనీ, ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రవర్తించే వారికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు.బహిరంగ సభలు, ఊరేగింపుల నిర్వహణలో జిల్లా పోలీస్ చట్టం ప్రకారం ముందస్తు లైసెన్సులు పొందాలని, పోలీసుల సూచనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వీటితో పాటు తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 ప్రకారం ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా, రిగ్గింగ్ వంటి అక్రమాలకు పాల్పడినా శిక్షార్హులన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల పోలీస్ కమీషనర్లు, ఎస్పీలు , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, శాంతి భద్రతల ఎజిజి రమణ కుమార్, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.




## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

● బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
● బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే
● అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి
● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అధికార పార్టీ అభ్యర్థలను గెలిపిస్తే అభివృద్ధి మరింత సాధ్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హుస్నాబద్లో ఎన్నికల ప్రచారంలో భారీ ర్యాలీతో స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడప కు వెళ్తూ మహిళలు ,వృద్ధులు , ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటు అభ్యర్థించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.హుస్నాబాద్ పట్టణంను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తున్నామని 20 స్థానాలు గెలిపిస్తే తనకు మరింత ప్రోత్సాహాన్నిస్తే అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామన్న మంత్రి. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు చేస్తున్నాం.. ఎల్లమ్మ ఆలయం ,పోచమ్మ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం. హుస్నాబాద్ అంటే గౌరవం పెరిగేలా చేశాం. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.. పీజీ మెడికల్ కాలేజీ వస్తుంది. హుస్నాబాద్ కి నలువైపుల నాలుగు లైన్ రోడ్డు వేస్తున్నాం. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటికి ప్రత్యేక సౌకర్యాలు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేశాం. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ శిక్షణ ఇస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం.. గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ..పట్టణంలోనే 500 ఇల్లు ఇచ్చాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. గతంలో తినే పరిస్థితి లేని దొడ్డు బియ్యం వచ్చేది. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలనే గెలిపించాలని స్థానిక ప్రజలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## నాలుగు వారాల్లో డిజిపిని నియమించండి

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వాదనలు వినిపించి విచారణను ముగించింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.సుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

## పేదోడి ఇల్లు కంటే కాళేశ్వరం 'కమిషన్లే' ముఖ్యమనుకున్నారు

గత పాలకులపై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.

కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం!

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... “గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు” అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.

దొరల పాలన వర్సెస్ పేదల పాలన : నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు!

అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు.




# మున్సిపోల్స్ ముగిసేలోపు కేంద్రం
# కేసీఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ముందా?

- బతుకమ్మ చీరల వ్యవహారం లోనూ బీఆర్ ఎస్ అవినీతికి పాల్పడింది
- బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి రేవంత్ సవాల్
- రాష్ట్రానికి బీజేపీ చేసింది కూడా ఏం లేదు
- చొప్పదండి బహిరంగ సభలో సీఎం రేవంత్ విమర్శ
- మా అభివృద్ధి పై అనుమానం ఉంటే.. ఎల్బీ స్టేడియానికి రావాలని పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపోల్స్ ముగిసేలోపు కేసీఆర్ను అరెస్ట్ చేసే దమ్ముందా? అని కేంద్ర బీజేపీ మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.'ప్రజా పాలన – ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం పుట్టారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. నిలువునా దోచుకున్నారని ఆరోపించారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులు అందరినీ ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. ప్రజలు ఛీ కొట్టిన తర్వాత.. బుద్ధి తెచ్చుకుని పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కోసం పని చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ సర్వం త్యాగం చేసి.. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించారని అన్నారు.

బీజేపీకి సవాల్..

మరోవైపు.. రాష్ట్రానికి బీజేపీ చేసింది కూడా ఏం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు రాగానే.. జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చి ప్రచారం చేయిస్తున్నారు. బడ్జెట్లో గాడిద గుడ్డు ఇచ్చాం.. తెలంగాణ ప్రజలు మనకు ఓట్లు వేయరు అని ఆ అధ్యక్షుడికైనా తెలియాలి కదా అని అన్నారు. బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే.. ముందుకు కాళేశ్వరం స్కామ్లో, ఫార్ములా ఈకార్ రేస్ కేసులో కేసీఆర్, కేటీఆర్ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అక్రమాల గురించి స్వయంగా ప్రధాని మోడీనే నిలదీసి.. ఇంకా ఎందుకు జైల్లో వేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఒకరిని ఒకరు ప్రొటెక్ట్ చేసుకుంటూ రాజకీయాల్లో కొనసాగుతున్నారని అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఉందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ బంధం నిజం కాకపోతే మున్సిపల్ ఎన్నికలు ముగిసేలోపు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేయాలని సవాల్ చేశారు.

ఎల్బీ స్టేడియానికి రండి..

పదేళ్లలో రాష్ట్రానికి బీఆర్ఎస్, పన్నెండు ఏళ్లలో దేశానికి బీజేపీకి చేసిన దానికంటే.. తాము రెండున్నరేళ్లలో ఎక్కువే చేశామని అన్నారు. 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ఇందులో ఎవరికైనా అనుమానం ఉంటే.. ఎల్బీ స్టేడియానికి రావాలని.. అక్కడే వివరంగా చెబుతా అని సవాల్ చేశారు. సన్నబియ్యం ఇస్తున్నాం, విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు పెంచినం, బ్రేక్ ఫాస్ట్ స్కీమ్లు తీసుకొచ్చినం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నం, రైతులకు ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు భరోసా, రైతు రుణమాఫీ, వరికి రూ.500 బోనస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటూపోతే అనేక పనులు రెండున్నరేళ్లలోనే చేసి చూపించామని అన్నారు.

ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల వ్యవహారంలోనూ బీఆర్ఎస్ నేతలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భార్యా, భర్తలు మాట్లాడుకునే ఫోన్లు కూడా విన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, సినిమా తారలు.. ఎవరి ఫోన్లూ వదల్లేదు. మంది ఫోన్లు వినే వాడు మనిషేనా? అలాంటి మనుషులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తే.. మన కళ్లలో మన వేలుతో పొడుసుకున్నట్లు ఉంటుందని అన్నారు.

వేములవాడకు వెళితే పదవి పోతుందా??

'చొప్పదండికి వస్తుంటే.. ఆది శ్రీనివాస్ వేములవాడ కు రావాలని ఆహ్వానించారు. ఇది విన్న కొందరు.. వేములవాడకు వెళ్లొద్దు అని చెవిలో చెప్పారు. వేములవాడకు



వెళ్లిన తర్వాత పదవి పోతుంది. ఇలా ఇప్పటికే చాలా మందికి జరిగిందని వారు చెప్పారు..ఇది విని నేను షాక్ అయ్యాను అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అట్ల ఎందుకు జరుగుతుంది? నేను మాత్రం తప్పకుండా వేములవాడకు వెళ్తా.. అది తప్పు అని నిరూపిస్తా. గతంలో వేములవాడకు రూ.150 కోట్లు ఇస్తానని కేసీఆర్ ప్రకటించి మోసం చేశారు. అలా మనం చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.150 కోట్లు మంజూరు చేశాం. బ్రహ్మాండంగా ఇప్పుడు అక్కడ పనులు జరుగుతున్నాయి' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అంతకుముందు.. ఏపీ పెట్టుబడుదారులు ఎంత అడ్డంపడ్డా సోనియా తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్కు నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చి.. కేసీఆర్ను సీఎం చేస్తే రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలి.. ఆస్తులు సంపాదించుకున్నాడని విమర్శిచారు.

మానవీయ బంధాలు

## నశించిపోవడం బాధాకరం

- మహిళా యువ న్యాయవాది హత్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- ఘటనపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో ఆస్తి వివాదం కారణంగా ఒక యువ న్యాయవాది దారుణంగా హత్యకు గురైన ఘటన తనను కలచివేసిందని మంత్రి సీతక్క తెలిపారు. ఆస్తులు, ఆర్థిక కారణాల పేరుతో రక్తసంబంధాలు తెగిపోవడం, మానవీయ బంధాలు నశించిపోవడం మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత విషాదకర పరిస్థితిగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోదర బంధం వంటి పవిత్రమైన సంబంధాలు కూడా ఆస్తుల కోసం హింసకు, హత్యలకు దారి తీస్తుండటం తీవ్రంగా కలవరపెడుతోందని మంత్రి పేర్కొన్నారు. న్యాయవృత్తిని ఎంచుకుని సమాజానికి సేవ చేయాలనుకున్న ఒక యువతి ఇలాంటి దారుణానికి బలవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఆస్తి వివాదాలకు హింసే పరిష్కారం అన్న భావన సమాజంలో పెరగడం ప్రమాదకరమని, సమస్యలను చర్చలు, న్యాయపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. మానవ విలువలు, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఒమన్ రాయబారితో జితేందర్ రెడ్డి భేటీ

తెలంగాణలో పెట్టుబడులు, ఉపాధి, క్రీడా సహకారంపై కీలక చర్చలు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (మాజీ ఎంపీ) ఏ.పీ. జితేందర్ రెడ్డి న్యూఢిల్లీలో ఒమన్ రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీతో ఇవాళ భేటీ అయ్యారు. న్యూఢిల్లీలోని ఒమన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం.. తెలంగాణ, ఒమన్ మధ్య సంబంధాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా సాగింది.

ఈ భేటీ ముఖ్యంశాలు ఇవీ : తెలంగాణలోని పెట్టుబడి అనుకూలమైన విధానాలను జితేందర్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒమన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రాయబారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ నుంచి గ్రానైట్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులను ఒమన్కు ఎగుమతి చేయడంపై సానుకూల చర్చలు జరిగాయి. తెలంగాణ, ఒమన్ మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంచేందుకు.. తెలంగాణ, ఒమన్ జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్బాల్ మ్యాచ్ నిర్వహించాలని.. ఏ.పీ.జితేందర్ రెడ్డి ప్రతిపాదించారు. దీనికి రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీ సానుకూలంగా స్పందించారు. ఒమన్లో నివసిస్తున్న తెలంగాణ వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించారు. తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని అభినందించిన ఇస్సా సలేహ్ అల్ షిబానీ.. త్వరలోనే ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలతో తదుపరి చర్చలు జరుపుతామని చెప్పారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం.

# గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్

- మంత్రి సీతక్క చొరవతో 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్రం ఉత్తర్వు లు
- తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల
- మిగిలిన నిధులను వెంటనే విడుదల చేయాలని సీతక్క విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రామాల అభివృద్ధికి కీలకమైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్లను విడుదల చేసింది. ఇది రాష్ట్ర గ్రామ పంచాయతీలకు ఊరటనిచ్చే పరిణామంగా చెప్పుకోవచ్చు. ఎన్నికల జాప్యంతో రెండేళ్లుగా నిధులు నిలిచిపోయాయి. 2024--25, 2025--26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల గత రెండేళ్లుగా నిలిచిపోయాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం, దానిపై వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ప్రధాన కారణంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం లిగ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాతే పెండింగ్ నిధులు విడుదల చేస్తాం అని స్పష్టంగా ప్రకటించింది. ఎన్నికలు లేని పరిస్థితిలో నిధుల విడుదల సాధ్యం కాదన్న కేంద్ర వైఖరి కారణంగా గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే కేంద్ర పెద్దలతో రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పలు దఫాల విజ్ఞప్తులు చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్తో పాటు ఇతర కేంద్ర పెద్దలను పలు దఫాలు ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం , ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అయినప్పటికీ, ఎన్నికలు పూర్తికాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు.ఎన్నికల అనంతరం నిధుల విడుదలకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపారు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధులు శాశ్వతంగా రద్దు అయ్యే ప్రమాదం ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేశారు. సంబంధిత శాఖ అధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి నిధులు తీసుకువచ్చే దిశలో దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. కేంద్ర శాఖలతో నిరంతర సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు కూడా నిరంతరంగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు చెసి నిధుల విడుదలకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది.

రూ.3000 కోట్ల వరకు పెండింగ్ నిధులు : 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి మొత్తం సుమారు రూ.3000 కోట్ల వరకు రావాల్సి ఉంది. అందులో తొలి విడతగా రూ.259.36 కోట్లను విడుదల చేయడం పట్ల గ్రామ పంచాయతీల్లో ఆశలు చిగురించాయి. మిగిలిన నిధులు కూడా దశలవారీగా విడుదల చేయాల్సి ఉంది. తొలి విడత నిధుల విడుదలపై మంత్రి సీతక్క హర్షం. గ్రామ పంచాయతీలకు ఎంతో కీలకమైన నిధులు విడుదల కావడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అదే సమయంలో మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క గట్టిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ స్వరాజ్యం బలోపేతం కావాలంటే గ్రామ పంచాయతీలకు సమయానికి నిధులు అందడం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (SWM) 4వ అంతస్తు, హెడ్ ఆఫీస్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.03/SE(SWM)/GHMC/2025-26, తేది: 05-02-2026
**పనుల పేర్లు/ఉత్పత్తులు:** పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే మరియు విమానాశ్రయ రహదారి పొడవునా యాంత్రిక పారిశుధ్య పనులను నిర్వహించడానికి (01) సంవత్సరం కాలానికి (2) సంఖ్యలో స్వీపింగ్ యంత్రాలను నియమించుకోవడం. **బిడ్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 06-02-2026 ఉ॥ 11.30 గం॥ల నుండి **ఆన్‌లైన్ బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 13-02-2026 ఉ॥ 11.45 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (SWM) మరియు (ట్రాన్స్‌పోర్ట్), 4వ అంతస్తు, సిసి కాంప్లెక్స్, GHMC, HO, ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాద్. సెల్ : 9121240341. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (SWM & ట్రాన్స్‌పోర్ట్), GHMC
DIPR.RO.No.14992-PP/CL/Advt/1/2025-26 , Dt: 05-02-2026

# ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు

- సుమారు రూ.40 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా
- ఈసారి జాతర లో 788 హుండీలు ఏర్పాటు
- హనుమకొండ టీటీడీ కల్యాణమండపంలో ఏర్పాట్లు
- లెక్కింపును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మేడారం మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ లెక్కింపు ప్రక్రియను గురువారం ప్రారంభించారు. దీని కోసం దాదాపు పది రోజుల సమయం పట్టనుందని అధికారులు చెబుతున్నారు. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం మహాజాతర అమ్మవార్లు వనప్రవేశం చేయడంతో పరిసమాప్తమైన నేపథ్యంలో హుండీల లెక్కింపు ప్రక్రియ ఈరోజు మొదలవడంతో హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు. మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును లాంఛనంగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**లెక్కింపు ప్రక్రియలో 500ల మంది సభ్యులు :** సమ్మక్క సారలమ్మ గద్దెల చెంత 588, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల చెంత 152 చొప్పున ఇంకా వడి బియ్యం కోసం 3, తిరుగువారం కోసం 40 మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది, సేవా సమితి నుంచి 500 మంది సభ్యులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

టీటీడీ కల్యాణ మండపంలో లెక్కింపు .

వేలల్లో మొదలై కోట్లకు చేరిన అమ్మవారి కానుకలు : సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వచ్చే కానుకలు తొలుత వేలు, ఆ తర్వాత లక్షల్లోకి చేరి క్రమంగా కోట్లకు చేరుకుంది. 2018 సంవత్సరంలో రూ. 8.14 కోట్లు, 2020లో రూ. 9.87 కోట్లు, 2022లో రూ. 12.45 కోట్ల ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం వచ్చింది. ఈసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతరకు భక్తులు భారీగా పోటెత్తినందున ఆదాయం కూడా అదే రీతిలో పెరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది.

తిరుగువారం పండుగకూ తగ్గని భక్తులు :ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గత నెల 28 నుంచి 31 వరకూ మహాజాతర అంగరంగ వైభవంగా జరిగింది. వనమంతా సందడి నెలకొని పరిసరాలు జన మేడారంగా మారిన152 చొప్పున ఇంకా వడి బియ్యం కోసం 3, తిరుగువారం కోసం 40 మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది, సేవా సమితి నుంచి 500 మంది సభ్యులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టమైన దృశ్యాలు చూశాం. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం మహాజాతర అమ్మవార్లు వనప్రవేశం చేయడంతో పరిసమాప్తమైన నేపథ్యంలో హుండీల లెక్కింపు ప్రక్రియ ఈరోజు మొదలవడంతో హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు. మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును లాంఛనంగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మేడారం మహాజాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తుల తాకిడి భారీ సంఖ్యలో పెరిగింది. జాతర ముగిసిన అనంతరం వచ్చిన ఆదివారం, ఆ తరువాత నిన్న బుధవారం జరిగిన తిరుగువారం పండుగ సందర్భంగా కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్నారు. మేడారం ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం మహాజాతర అమ్మవార్లు వనప్రవేశం చేయడంతో పరిసమాప్తమైన నేపథ్యంలో హుండీల లెక్కింపు ప్రక్రియ ఈరోజు మొదలవడంతో హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు. ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా గద్దెల చుట్టూ ఏర్పాటు చేసిన రాతి దిమ్మెలు కొంత వరకు కదిలిన నేపథ్యంలో అవి కింద పడకుండా తీసి పక్కన పెట్టినట్లు మంత్రి కొండా సురేఖ వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మిగతా పెండింగ్ పనులతో పాటు శాశ్వత నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.

Muthoottu Mini Financiers
MUTHOOTTU M MATHEW
**Registered Office: 65/623-K, Muthoottu Royal Towers, Kaloor, Kochi, Kerala - 682017**
CIN: U65910KL1998PLC012154 GSTIN: 36AABCM5994M1ZS
**GOLD AUCTION NOTICE**
దిగువ ఇవ్వబడిన బ్రాంచ్‌లలో గోల్డ్ లోన్ నంబర్ల ద్వారా తమ ఆభరణాలను తాకట్టు పెట్టిన సంబంధిత రుణగ్రహీతలందరి సమాచారం కోసం ఈ ప్రకటన జారీ చేయబడింది.
పదేపదే గుర్తుచేసినప్పటికీ మరియు రిజిస్టర్డ్ లేఖల ద్వారా తెలియజేసినప్పటికీ, తమ గడువు ముగిసిన ఖాతాలను తిరిగి పొందడంలో విఫలమైన డిఫాల్ట్ కస్టమర్ల బంగారు ఆభరణాల కోసం ఈ వేలం నిర్వహించబడుతుంది. ఈ వేలం ఆయా బ్రాంచ్‌లలో 21.02.2026వ తేదీన ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుంది. తెలియజేసిన తేదీన బ్రాంచ్ వేలం విజయవంతం కాని పక్షంలో, బకాయి మొత్తాన్ని వసూలు చేయడానికి, ఆమోదించబడిన వేలం నిర్వాహకుల సమక్షంలో, తదుపరి తేదీలలో ఆయా జిల్లా వేలం కేంద్రాలలో పబ్లిక్ వేలం/ఇ-వేలం ద్వారా అదే వేలం నిర్వహించబడుతుంది. ఈ షెడ్యూల్ ప్రకారం వేలం ప్రక్రియ ఏ కారణం చేతనైనా పూర్తి కాకపోతే, ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై తదుపరి తేదీన కొనసాగించబడుతుంది. వేలం తేదీలో ఏదైనా మార్పు ఉంటే, అది ఆయా బ్రాంచ్‌లు/వేలం కేంద్రాలలో ప్రదర్శించబడుతుంది.
**BHADRADRI KOTHAGUDEM DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED 12-2-109/1 GROUND FLOOR, BUS STAND ROAD, OPP:VIJAYA BHASKARA THEATRE MAIN ROAD BHADRACHALAM,KOTHAGUDEM DISTRICT TELANGANA 507111 **AUCTION DATE: 27.02.2026**
**TLG-BHADRACHALAM:** 512620246, 512620618, 512620808, 512620893, 512620895, 512620898, 512620906, 512620939, 512620962, 512620963, 512620966, 512620967, 512620977, 512620981, 512621028, 512621046, 512621052, 512621053, 512621083, 512621094, 512621095, 512621122, 512621356, 512621408, 512621417, 512621419, 512621420, 512621451, 512621689, 512621731, 512621834, 512621835, 512622008, 512622015, 512622323, 512622346, 512622355, 512622445, 512622494, 512622663, 512622710, 512622756, 512622782, 512622796, 512622863, 512622887, 512622921, 512622968, 512623068, 512623129, 512623177, 512623245, 512623518, 512623725, 512623766, 512623833, 512624049, 512624080, 512624121, 512624148. **TLG-PALONCHA:** 38831, 39043, 39156, 39667.
**HANAMKONDA DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 2/11/314 1ST FLOOR SHRIRAMA NILAYAM GOPALAPURAM ROAD 100 FT ROAD HANAMKONDA WARANGAL TELANGANA HANAMKONDA WARANGAL TELANGANA 506009 **AUCTION DATE: 04.03.2026**
**TLG-DABALA CROSS RD:** 38335, 38382, 38396, 38437, 38461, 38502, 38512, 38528, 38576, 38764, 38828, 38951, 39092, 39306, 39312, 39313, 39316, 39317, 39319, 39401, 39448, 39451, 39975, 40013, 40025, 40027, 40029, 40036, 40077, 40125, 40184, 40189, 40402, 40583, 40611, 40649, 40653, 40658, 40699, 40758, 40760, 40862, 41162, 41163, 41254, 41323. **TLG-GOPALAPURAM RD:** 24580, 24866, 24974, 24975, 25455, 25467, 25741, 25947, 26023, 26213, 26233, 26601, 26804, 26827. **TLG-KAZIPET:** 8824, 8852, 8876, 8886, 9048, 9049, 9348, 10228. **TLG-MULAGU ROAD:** 15020, 15040, 15066. **TLG-NAIM NAGAR:** 46294, 46365, 47139, 47272, 47536, 48729, 48766, 49041. **TLG-NAKAL GUTA RD:** 19556, 19815, 19920, 20879, 20992.
రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఈ ప్రయత్నం ఇతర రాష్ట్రాలు, కేంద్ర ఆరోగ్య సంస్థలు, మరియు ప్రైవేట్ హాస్పిటల్ నెట్‌వర్క్‌లకు పునరావృతమయ్యే మోడల్‌గా మారుతుంది. ద

అంతేకాక, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ భారతీయ తయారీతో గ్లోబల్ స్థాయి వైద్య సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతోంది. ఈ కార్యక్రమం విధానం, ఆవిష్కరణ, మరియు అమలు సమన్వయం ఉంటే ఏం సాధ్యమో దేశవ్యాప్తంగా చూపిస్తుంది.

## ఐఈఎస్‌ఏ: భారత బ్యాటరీ డిమాండ్ విస్తరణ



భారతదేశంలో విద్యుత్ వాహనాలు మరియు శక్తి నిల్వ అవసరాల పెరుగుదల కారణంగా, ఆధునిక రసాయన కణాల బ్యాటరీల డిమాండ్ 2025లో 28 గిగావాట్టు గంటల నుండి 2040 నాటికి 700 గిగావాట్టు గంటల వరకు పెరుగుతుందని ఐఈఎస్‌ఏ నివేదిక తెలిపింది. 2047 వరకు, మొత్తం బ్యాటరీ డిమాండ్ 1.3 టెరావాట్టు గంటల నుంచి 1.9 టెరావాట్టు గంటల వరకు చేరవచ్చని అంచనా. 2047 వరకు, బ్యాటరీ డిమాండ్‌లో 60%-77% ఈవీలకే చెందుతుందని, ప్రధానంగా రెండు, మూడు చక్రాల వాహనాలు, వ్యక్తిగత వాహనాలు మరియు వాణిజ్య ఫ్లీట్ల ద్వారా నడుస్తుందని, అలాగే స్థిర శక్తి నిల్వలు 2030 తర్వాత వేగంగా పెరుగుతాయని నివేదిక సూచిస్తుంది. లిథియం ఐరాన్ ఫాస్ఫేట్ (ఎల్‌ఎఫ్‌పి) రసాయనాలు ఎక్కువ వినియోగంలో ఉంటాయి, మరియు ఎన్‌ఎంసి, ఎల్‌ఎంఎఫ్‌పి, సోడియం-ఐయాన్, ఫ్లో బ్యాటరీలు ప్రత్యేక వినియోగాల కోసం ఉపయోగపడతాయి. ఐఈఎస్‌ఏ దేశీయ ఉత్పత్తి, పదార్థ స్థానికీకరణ, సరఫరా-శృంఖల భద్రత మరియు సమగ్ర ప్రోత్సాహక విధానాల ద్వారా భారతదేశం గ్లోబల్ నాయకత్వ స్థాయికి చేరుకోవచ్చని సూచిస్తుంది.

## కల్యాణ్ జువెల్లర్స్ ప్రేమాభరణాల ప్రత్యేక సంగ్రహం



ఈ ప్రేమ పండుగ సందర్భంలో కల్యాణ్ జువెల్లర్స్ రూపొందించిన ఈ అభరణాల సమాహారం ప్రేమను, అనుబంధాన్ని, వ్యక్తిగత భావోద్వేగాలను సుందరంగా ప్రతిబింబిస్తుంది. హృదయ ఆకృతులతో, మెరిసే రత్నాల తళుకులతో, సున్నితమైన రంగుల స్పర్శతో రూపొందించిన ప్రతి ఆభరణం స్వీయ ప్రేమను, జీవితాంత బంధాన్ని లేదా కొత్త ప్రయాణ ఆరంభాన్ని సూచిస్తుంది. రోజువారీ ధరింపుకు అనువుగా, భావపూర్వకంగా రూపొందిన ఈ కాలాతీత ఆభరణాలు ప్రేమ జ్ఞాపకాలను దీర్ఘకాలం నిలిపే అమూల్య గుర్తులుగా నిలుస్తాయి.

### ఇన్‌గవర్న్ రీసెర్చ్ సర్వీసెస్

## దత్తాంశ రక్షణ గడువులు ఆర్థిక వృద్ధికి ముప్పు

డిజిటల్ వ్యక్తిగత దత్తాంశ రక్షణ నియమాల అమలుకు గడువులు కుదించడంపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నియమాల ఉద్దేశ్యం అవసరమైనదే అయినప్పటికీ, తక్కువ సమయంలో అమలు చేయడం వల్ల పెద్ద సంస్థలకు భారంగా మారడమే కాక నూతన సంస్థలు, చిన్న వ్యాపారాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. దత్తాంశ నిల్వ, తనిఖీలు, సాంకేతిక మార్పులకు అధిక వ్యయం కావడం పెట్టుబడులు, ఆవిష్కరణలు తగ్గే ప్రమాదాన్ని పెంచుతుందని తెలిపారు. దశల వారీగా, స్పష్టమైన మార్గదర్శకాలతో అమలు చేస్తేనే పౌరుల గోప్యతను కాపాడుతూ దేశ ఆర్థిక చైతన్యాన్ని నిలబెట్టగలమని సమావేశంలో పాల్గొన్నవారు సూచించారు.

## కటక్‌లో మహీంద్రా ఆధునిక ట్రక్-బస్ డీలర్‌షిప్ ప్రారంభం



మహీంద్రా ట్రక్ అండ్ బస్ బిజినెస్ నాలుగు సంవత్సరాలలో గొప్ప వృద్ధిని సాధించిన తర్వాత, కటక్, ఒరిస్సాలో కొత్త ఆధునిక 3ూ డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. ఈ సౌకర్యంలో ఆరు సర్వీస్ బేస్లు ఉన్నాయి, ఇవి రోజు పది కంటే ఎక్కువ వాహనాలను సేవ చేయగలవు. డ్రైవర్ల కోసం లాజింగ్ సౌకర్యాలు, 24 గంటల బ్రేక్‌డౌన్ సహాయం, యాడ్‌బ్లూ అందుబాటుతో, వినియోగదారులకు అత్యాధునిక అనుభవాన్ని అందించడం లక్ష్యంగా ఉంది.

మహీంద్రా ట్రక్, బస్, మరియు కన్స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ విభాగాధిపతి మిస్టర్ వినోద్ సహాయ్ ప్రకారం, "మా డీలర్‌షిప్ కస్టమర్-ఫ్రెండ్లీ మరియు ప్రపంచ-తరహా సేవల అందింపులో ముందస్తు అడుగు" అని తెలిపారు. మహీంద్రా ప్రస్తుతం ఇండియాలో ట్రక్ మరియు బస్ మార్కెట్‌లో సుమారు 7% వాటాను కలిగి ఉంది. 2031 నాటికి 10-12% మరియు 2036 నాటికి 20%కి చేరడానికి లక్ష్యం ఉన్నట్టు తెలిపారు.

మహీంద్రా డీలర్‌షిప్‌లో వినియోగదారుల అనుభవం ముఖ్యంగా భావించబడింది. మహీంద్రా ఐమాక్స్ టెలిమాటిక్స్ సిస్టమ్ ద్వారా వాహనాల స్థానం, ఆరోగ్యం, డ్రైవర్ పనితీరు, ఫ్లీట్ డ్యాష్‌బోర్డ్‌లను పర్యవేక్షించవచ్చు. బ్లాజో ఎక్స్, ఫ్యూరియో, ఆప్టిమో, జాయో వంటి వాహనాలు డబుల్ సర్వీస్ గ్యారంటీతో వస్తాయి -- 48 గంటల్లో రోడ్డు పైకి తీసుకువచ్చకపోతే రోజు రూ. 1000/- మరియు డీలర్ వర్క్‌షాప్‌లో 36 గంటల్లో తిరిగి తీసుకురాకపోతే రూ. 3000/- పరిహారం.

మహీంద్రా ట్రక్-బస్ వ్యాపారం, ఇన్‌గ్రేటెడ్ ట్రక్కింగ్ మరియు ప్రజల రవాణా పరిష్కారాలను అందిస్తుంది. హెచ్‌సివి మరియు ఐసివి వాహనాలు భారత అవసరాలకై డిజైన్ చేయబడ్డాయి. చకాన్ (పుణె)లో కొత్త ప్లాంట్‌లో, 700 ఎకరాల స్థలంలో, రూ. 4,000 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి జరుగుతోంది. ఎల్సివి ట్రక్ ఢ బస్‌లు జహీరాబాద్ (తెలంగాణ) ఫ్యాక్టరీలో తయారు అవుతున్నాయి.

మహీంద్రా మరియు ఎస్‌ఎంఎల్ నెట్‌వర్క్‌తో కలిపి, 200 3ూ డీలర్‌షిప్‌లు, 400 సర్వీస్ టచ్‌పాయింట్‌లు, 2000o స్పేర్ల రిటైలర్‌లు, 200o మొబైల్ సర్వీస్ వాహనాలు, 22 ఎం-పార్ట్స్ ప్లాజా లు ఉన్నాయి. 24/7 మల్టీ-లింగువల్ హెల్ప్‌లైన్ ద్వారా వినియోగదారులకు తక్షణ సహాయం అందుతోంది. ఈ విధంగా, మహీంద్రా కస్టమర్ సెంట్రిక్ సేవలతో భారత కమర్షియల్ వాహన రంగంలో ముందంజ పడింది.

## డెజర్వ్: దక్షిణ రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి కేంద్రాలు




భారతదేశం దక్షిణ రాష్ట్రాలలో ఆర్థిక వృద్ధి వేగంగా జరుగుతోంది. 2026-30 మధ్య, కర్ణాటకా మరియు తెలంగాణ ప్రత్యేకంగా 7% పైగా వృద్ధిని సాధించనున్నాయి. ఐటీ మరియు సాంకేతిక సేవల రంగం ఈ వృద్ధిని నడిపించనుంది, ముఖ్యంగా తెలంగాణలో ఐటీ 13% ఆర్థికంగా, కర్ణాటకాలో సమాచార, కమ్యూనికేషన్ రంగం 22% వద్ద ఉంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి గ్లోబల్ సంస్థలు పెద్ద పెట్టుబడులు పెట్టడం ద్వారా ఈ ప్రాంతాల ప్రాధాన్యతను చూపుతున్నాయి. తమిళనాడు కూడా గణనీయమైన వృద్ధిని సాధించి ఆర్థిక కేంద్రంగా ఎదుస్తుంది. ఈ మార్పులు భవిష్యత్తులో పెట్టుబడిదారులకు ముఖ్యమైన అవకాశాలను సృష్టిస్తాయి.

## మూడో త్రైమాసికంలో లాభాల బాటలోకి ప్రవేశం




డిసెంబర్ రెండువేల ఇరవై ఐదు తో ముగిసిన మూడో త్రైమాసికంలో మొబిక్విక్ సంస్థ లాభాలను నమోదు చేస్తూ కీలక మలుపు సాధించింది. వ్యయ నియంత్రణ, నిర్వహణ క్రమశిక్షణ మరియు చెల్లింపులు--ఆర్థిక సేవల విభాగాల్లో బలమైన పనితీరు కారణంగా ఆదాయం, లాభదాయకత స్పష్టంగా మెరుగుపడ్డాయి. డిజిటల్ చెల్లింపుల పరిమాణం చారిత్రాత్మక గరిష్టానికి చేరగా, యూపీఐ లావాదేవీల్లో వేగవంతమైన వృద్ధి కొనసాగింది. రుణ సేవల విభాగం కూడా పునరుద్ధరణ సాధించి మెరుగైన నాణ్యతతో ఆదాయం అందించింది. లాభదాయకతను నిలబెట్టుకుంటూనే బాధ్యతాయుతంగా విస్తరణ సాధించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

## హేసెల్ విమాన నిబంధన ఎంఆర్‌ఓ కోసం హెచ్‌సిఎల్‌టెక్ తో భాగస్వామ్యం

హాంకాంగ్ ఏరో ఇంజిన్ సర్వీసెస్ లిమిటెడ్ (హేసెల్) తన మెంటనెన్స్, రిపేర్ మరియు ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) ఆపరేషన్లను డిజిటల్ విధంగా మార్చడానికి హెచ్‌సిఎల్‌టెక్ ను ఎంపిక చేసింది. హెచ్‌సిఎల్‌టెక్ యొక్క ఐఎంఆర్‌ఓ/4 ఆస్తి నిర్వహణ పరిష్కారం, ఎస్‌ఏపీ ఎస్/4హానాతో సమన్వయం చేయబడింది, హేసెల్ కు నిర్వహణ అమలు వ్యవస్థ (ఎంఈఎస్) గా హాంకాంగ్‌లో అమలు కానుంది.

ఈ భాగస్వామ్యం హేసెల్ యొక్క ఎంఆర్‌ఓ ప్రక్రియలను సులభతరం చేస్తుంది, సమర్థతను పెంచుతుంది మరియు వ్యాప్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిజకాలిక డేటా విశ్లేషణ ద్వారా వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం, వనరుల సద్వినియోగం, మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం సులభమవుతుంది.

హేసెల్ ఫైనాన్స్ ఢ అడ్మినిస్ట్రేషన్ జెనరల్ మేనేజర్ రవీంద్ర్ బెడి ప్రకారం, "ఐఎంఆర్‌ఓ/4 ను ఎస్‌ఏపీ ఎస్/4హానా తో సమన్వయం చేయడం ద్వారా ప్రతి షాప్ సందర్శనలో పారదర్శకత, నిరంతర నాణ్యత, మరియు వర్క్‌ఫ్లో యొక్క పూర్తిస్థాయి ట్రేసబిలిటీ కల్పిస్తుంది. ఇది అవరోధాలను తగ్గించి, నిర్వాహణ సామర్థ్యాన్ని పెంచుతుంది."

హెచ్‌సిఎల్‌టెక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ సర్కార్ తెలిపారు, "హేసెల్ తో భాగస్వామ్యం విమాన పరిశ్రమలో డిజిటల్ సమర్థతకు కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తోంది. హెచ్‌సిఎల్‌టెక్ యొక్క విమాన పరిశ్రమ నిపుణతలను హేసెల్ యొక్క ప్రపంచ-స్థాయి మెంటనెన్స్ సామర్థ్యాలతో కలిపి, ఇంజిన్ ఎంఆర్‌ఓ ఆపరేషన్లను నిజకాలిక విజిబిలిటీతో మరింత సమర్థవంతంగా మారుస్తున్నాము."

ఐఎంఆర్‌ఓ/4, ఫైనాన్స్ మరియు మెటీరియల్ ప్లానింగ్ వంటి ఎంటర్ప్రైజ్ ప్రక్రియలతో మెంటనెన్స్ ను సమన్వయం చేస్తుంది. దీని ద్వారా టర్న్ అరౌండ్ సమయం, ఖర్చులు తగ్గతాయి, మరియు గ్లోబల్ కంప్లయెన్స్ ను పాటించడం సులభమవుతుంది. హేసెల్ కు ఇది స్థిరమైన, స్కేలబుల్ డిజిటల్ ఫౌండేషన్‌ను అందిస్తోంది.

## ఏబీడీ మాస్ట్రో 'ది కలెక్టివ్' 34 ఏళ్ల విలాస విరుద్ధం



ఏబీడీ మాస్ట్రో కంపెనీ భారత మార్కెట్లో తన అద్భుతమైన విలాసిక స్పిరిట్స్ 'ది కలెక్టివ్' లిమిటెడ్ ఎడిషన్ 34 ఏళ్ల సింగిల్ మాల్ట్ ను ప్రారంభించింది. మాకల్లాన్ డిస్టిలరీలో 1991 లో తయారు చేసిన ఈ రేర్ మాల్ట్ శతాబ్దాలుగా మచ్చికలో ముడిపడి, సున్నితమైన పువ్వు, నారింజ, మాల్టీ రుచులను షెర్రీ రుచి తో సమన్వయం చేస్తుంది. కేవలం 60 ప్రత్యేక సంఖ్యలతో హ్యాండ్-క్రాఫ్ట్ డీకాంటర్లు మాత్రమే లభ్యమవుతాయి, ప్రతి బాటిల్ స్వతంత్రంగా బంగారం అక్షరాలతో శిల్పం చేయబడి, ప్రత్యేకమైన చెక్క పెట్టెలో అందించబడుతుంది. రంగ్, సంపద, వైభవం మరియు ఆధునిక విలాసానికి గుర్తుగా, భారత సౌకర్య ప్రాంతాల కొన్ని నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది, మరియు ప్రతి బాటిల్ రణ్వీర్ సింగ్ చేత సంతకం చేయబడిన వ్యక్తిగత లేఖతో ఉంటుంది.

## మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ ఇండియా మీడియా ఎక్స్‌పో విస్తరణ కౌశలం



హైదరాబాద్: మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ ట్రేడ్ ఫెయిర్స్ ఇండియా మరియు బిజినెస్‌లైవ్ ట్రేడ్ ఫెయిర్స్ కలసి సైన్ ఇండియా ఎక్స్‌పోను మీడియా ఎక్స్‌పోగా మార్చి, కొత్తగా కోచీ మరియు హైదరాబాద్‌లో కూడా ప్రారంభించనున్నాయి. దీని ద్వారా తమిళనాడు, కేరళ, తెలంగాణ వంటి దక్షిణ భారత మార్కెట్లలో మీడియా ఎక్స్‌పో ప్రాముఖ్యత పెరుగుతుంది. ఈ భాగస్వామ్యం ప్రింటింగ్, సైన్, బ్రాండింగ్, డిజిటల్ మరియు అవుట్-ఆఫ్-హోమ్ పరిష్కారాల వాణిజ్య వేదికగా మారి, వ్యాపారుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఇరు సంస్థల అనుభవం కలిసిపోవడం వల్ల, ప్రదర్శకుల సంఖ్య పెరుగుతూ, పరిశ్రమకు మరింత సమగ్ర వేదిక ఏర్పడనుంది.

Standard Engineering
Customer Inspired Excellence

స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్
(ఫార్మెర్ల్య నోన్ అస్ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్)
సీఐఎన్: L29220TG2012PLC082904
రిజిస్టర్డ్ ఆఫీస్: డి-12, ఫేజ్ వన్, ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500055
కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, పీఎన్ఆర్ హై నెస్ట్, హైదర్నగర్, కెపిహెచ్బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500085
ఫోన్: +040 35182204 ఇమెయిల్: corporate@standardengtech.com వెబ్సైట్: www.standardengtech.com

డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆడిట్ చేయని (కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్) ఆర్థిక ఫలితాల ప్రకటన

సెబీ (లిస్టింగ్ బాధ్యతలు మరియు వెల్లడింపుల అవసరాలు) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") లోని రెగ్యులేషన్ 33 ప్రకారం, స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (ఫార్మెర్ల్య నోన్ అస్ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్) ("కంపెనీ") డైరెక్టర్ల బోర్డు గురువారం, ఫిబ్రవరి 05, 2026న నిర్వహించిన సమావేశంలో, డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ("ఆర్థిక ఫలితాలు") ఆమోదించింది.

కంపెనీ యొక్క స్టాట్యూటరీ ఆడిటర్లు అయిన ఎం/స్. ఎం.ఎస్.కె.ఎ & అసోసియేట్స్ ఎల్ఎల్పి జారీ చేసిన లిమిటెడ్ రివ్యూ రిపోర్ట్(లు) (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్)తో పాటు ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్సైట్ www.standardengtech.com లో, అలాగే స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్సైట్లలో www.bseindia.com మరియు www.nseindia.com వద్ద అందుబాటులో ఉన్నాయి.

SEBI లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 47 ప్రకారం, కింది క్విక్ రెస్పాన్స్ (క్యూ ఆర్) కోడ్ను స్కాన్ చేయడం ద్వారా కూడా ఈ ఫలితాలను చూడవచ్చు.

స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్
(ఫార్మెర్ల్య నోన్ అస్ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్)
Sd/-
కందుల రామకృష్ణ
డైరెక్టర్
డైరెక్టర్ గుర్తింపు సంఖ్య: 05281520

తేదీ: ఫిబ్రవరి 05, 2026
స్థలం: హైదరాబాద్
CONCEPT





# మోడీపై దాడికి ప్లాన్!

● ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు విపక్షం పథక రచన ● ప్రశ్నోత్తరాల సమయంలో వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టిప విపక్ష సభ్యులు ● ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి దిగువసభ ఆమోదం ● 2004 తర్వాత ఇదే మొదటిసారి కావటం గమనార్హం ● సభకు రావొద్దని ప్రధానికి సలహా ఇచ్చిన స్పీకర్



PTI

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి.లోక్‌సభలో ప్రధాని మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

**స్పందించిన స్పీకర్ :** ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. "రాజకీయ విభేదాలను స్పీకర్ స్థానం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదు. నిన్న కొంతమంది ఎంపీలు సభలో ప్రవర్తించిన తీరు హేయమైనది. ప్రధాని ప్రసంగం సమయంలో గొడవ చేయాలని కాంగ్రెస్ ఎంపీలు ప్లాన్ చేశారు. వారు ప్రధాని కుర్చీని చుట్టుముట్టారు. ఆ సమయంలో ప్రధాని సభకు వస్తే పరిస్థితి అదుపుతప్పుతుందని భావించాను. అందుకే ఆయనకు సలహా ఇచ్చి సభకు రావొద్దని చెప్పాను. ఇది పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చ" అని స్పీకర్ పేర్కొన్నారు.

**అసలేం జరిగింది?** వాస్తవానికి బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించాల్సి ఉంది. కానీ, విపక్ష ఆందోళనల నేపథ్యంలో మోదీ మాట్లాడకుండానే సభ వాయిదా పడింది. లోక్‌సభలో బుధవారం ఉదయం 11గంటలకు సభ సమావేశం కాగానే స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టగా విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంసహా వివిధ అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ మధ్యాహ్నం 12గంటల వరకు సభను వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. విపక్ష సభ్యుల నినాదాల మధ్యనే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఓ ప్రకటన చేశారు.

అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా పడింది. ఆ తర్వాత తిరిగి సమావేశం కాగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. దీంతో ప్యానల్ స్పీకర్ టి.కృష్ణప్రసాద్ సాయంత్రం 5 గంటల వరకు వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించటంతో ప్యానల్ స్పీకర్ సభను రేపటికి వాయిదావేశారు. ఫలితంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పలేకపోయారు.

**మహిళా ఎంపీలే అస్త్రంగా? :** లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్టు సమాచారం. వారు బ్యానర్లతో మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, ఈ కుట్ర గురించి సమాచారం రావడంతో స్పీకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే సభను వాయిదా వేయాలని నిర్ణయించారు" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని సీటు దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

**2004 తర్వాత ఇదే తొలిసారి :** సాధారణంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని సమాధానం ఇస్తారు. కానీ ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానాన్ని ఆమోదించారు. ఇలా జరగడం 2004 తర్వాత ఇదే తొలిసారి. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా విపక్షాల ఆందోళన వల్ల మాట్లాడలేకపోయారు. అప్పుడు విపక్షంలో ఉన్న బీజేపీ అధ్యక్షురాలు, మన్మోహన్ సింగ్ ప్రసంగించకుండానే ఓటింగ్‌ను కోరారు. ఇప్పుడు రాజ్యాంగ నిపుణుడు పి.డి.టి. ఆచారి కూడా దీనిని "అసాధారణ పరిణామం"గా అభివర్ణించారు.

**సభలో నిరసనలు :** గురువారం సభ ప్రారంభం నుంచే గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లారు. ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. వాటిపై 'సరెండర్-నరెండర్' అనే నినాదాలు రాసి ఉన్నాయి. ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో అంశాన్ని లేవనెత్తారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకం గురించి రాహుల్ ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ అనుమతించకపోవడంతో ఆందోళన తీవ్రమైంది.

## నైజీరియాలో ఘోరం.. 200 మంది ఊచకోత..!



న్యూఢిల్లీ : నైజీరియా )లో సాయుధమూక నరమేధం సృష్టించింది. రెండు గ్రామాల్లోని ప్రజలపై దాడులు చేసి.. 200 మందిని అతి దారుణంగా చంపేశారు. పలు ఇళ్లు, దుకాణాలను కూడా తగలబెట్టారు. క్వారా రాష్ట్రంలోని వోరో, నూక అనే రెండు గ్రామాల్లో ఈ దాడులు జరిగాయి. వోరో స్థానిక నాయకుడు సైదు బాబాఅహ్మద్ మాట్లాడుతూ.. ప్రజలను చుట్టుముట్టి, వారి చేతులను వెనక్కి కట్టి ఆ తర్వాత కాల్చి చంపేశారని తెలిపారు. దాడి నుంచి కొంతమంది ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారని.. ప్రస్తుతం వారి ఆచూకీ తెలియడం లేదని వెల్లడించారు. తాజా ఘటనకు సంబంధించి స్థానిక మీడియాలో వీడియోలు ప్రసారమయ్యాయి. అందులో వీధుల్లో పెద్దసంఖ్యలో మృతదేహాలు పడి ఉన్నట్లు కన్పించాయి. ఈ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. దుండగులు దాదాపు ఐదు నెలల నుంచి గ్రామస్థులకు హెచ్చరిక లేఖలు పంపుతున్నారని.. అయినా భద్రతా పరమైన చర్యలు తీసుకోలేదని మండిపడింది. ఇటీవల నైజీరియా సైన్యం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఆపరేషన్లు నిర్వహించి 150 మందిని మట్టుబెట్టింది. ఈ సైనిక చర్యకు ప్రతిస్పందనగానే తాజా దాడులు జరిగాయని క్వారా గవర్నర్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. దీన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇదిలాఉంటే.. కాట్సినా రాష్ట్రంలో కూడా దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక పోలీసులు తెలిపారు.

# హస్తం పార్టీకి నో విజన్, నో ప్లాన్, నో ఐడియా..

● వికసిత్ భారత్ లక్ష్యంగా 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు ●కాంగ్రెస్ రైతుల్ని మోసం చేసింది.. ●చిన్నాకారు రైతుల గురించి పట్టని పార్టీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు ● దేశ అ?త్యున్నత పదవిని విపక్షాలు అవమానించిన విపక్షాలు ●రాజ్యసభలో ప్రధాని మోదీ ఫైర్ స్పీచ్..



న్యూఢిల్లీ: బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చొని నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. భారత ఆర్థిక వ్యవస్థ, ఇటీవల పలు దేశాలతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్స్ గురించి సభకు వివరించారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య సభలో ప్రధాని ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి నిరసనగా విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విపక్షాలు అడుగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని చెప్పారు. రాజ్యసభలో చర్చ జరిగే సమయంలో విపక్షాలు హుందాగా ఉండాలని, కానీ వారు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని వెల్లడించారు. మరోవైపు.. ..?'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కావు. దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఒక విజన్ లేదు. ఎన్డీయే హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. మా హయాంలో అనేక సంస్కరణలు చేపట్టాం. భారత్ తొమ్మిది దేశాల్లో ట్రేడ్ డీల్ చేసుకుంది. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొవడానికి దేశం సిద్ధంగా ఉంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇటీవలి కాలంలో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. 27 దేశాలు, ఈయూతో అనేక ఒప్పందాలు చేసుకున్నాం' అని చెప్పుకొచ్చారు.

ముఖ్యంగా కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఒప్పందాల గురించి మాట్లాడితే, ప్రజలకు భోఫోర్స్ గురించి ప్రస్తావించే వారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఆలోచనలు లేవు, విజన్ లేదు, ప్రణాళిక లేదు, వారు చేసిన గందరగోళాన్ని చక్కదిద్దడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధాని అన్నారు. యూపీఏ హయాంలో భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, ఇప్పుడు నాలుగో స్థానంలో ఉందని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో పీఎస్‌యూలకు తాళాలు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. దేశంలో రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో ఉన్న సన్న, చిన్నకారు రైతుల గురించి ఆ పార్టీ ఎప్పుడూ ఆలోచించలేదని, బీజేపీ మాత్రం కిసాన్ సమ్మాన్ నిధిని ఇచ్చి రైతులకు ఆసరాగా నిలుస్తోందని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో వారు జేబులు నింపుకోవడానికి మాత్రమే సరిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ప్రధాని అన్నారు. ప్రపంచంలో భారత పరపతి పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదని, వికసిత్ భారత్ లక్ష్యంగా భారత్ సాగుతోందన్నారు. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, భారత్‌లో మాత్రం యువత జనాభా అధికంగా ఉందని చెప్పారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదని మోదీ అన్నారు . రాష్ట్రపతిని విపక్షాలు దారుణంగా అవమానించారు. దేశ అ?త్యున్నత పదవిని విపక్షాలు అవమానించాయి. దేశ అత్యున్నత పదవిని, రాజ్యాంగాన్ని, ఆదివాసీలను అవమానించారు. లోక్‌సభలో విపక్షాల ప్రవర్తన సిగ్గుచేటు. స్పీకర్ కుర్చీలో కూర్చున్న దళితులను విపక్షాలు అవమానించాయి. అసోం ప్రజలు ఈ అవమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. కాంగ్రెస్ యువరాజు ఓ ఎంపీని ద్రోహి అన్నారు. అతనికి గర్వం తలకెక్కింది. కాంగ్రెస్ నుంచి ఎంతో మంది పార్టీని వీడారు. బిట్టు సిక్కు కావడంతో అతడిని అవమానించారు. సిక్కుల పట్ల ఎంత ద్వేషం ఉందో వారి మాటల్లో కనిపించింది అని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తుండగా విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. దేశంలో నియంతృత్వం నడవదని, విపక్ష నేతను మాట్లాడనివ్వాలంటూ విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఇలా విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ క్రమంలోనే ఖర్గే తన వయసు రీత్యా కూర్చొని నిరసన తెలిపితే బాగుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు.

## అక్రమ వలసదారుల్ని తృణమూల్ రక్షిస్తోంది..

వారి కోసం కోర్టులకు వెళ్తోంది.. మమతా బెనర్జీపై మోదీ ధ్వజం..



న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక కార్యక్రమం "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "పై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అయితే, ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ రాజ్యసభలో లేవనెత్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడుతూ.. మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. అక్రమ వలసదారుల్ని రక్షించడానికి తృణమూల్ కాంగ్రెస్ కోర్టుకు వెళ్తోందని అన్నారు. మమతా బెనర్జీ పేరును నేరుగా ప్రస్తావించకుండా ఆయన విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్న భారత ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ××కి వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. దేశ యువత కోసం ఉద్దేశించిన అవకాశాలను అక్రమ వలసదారులు దొంగిలిస్తున్నారని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎంసీ కేవలం అధికారం గురించి మాత్రమే ఆలోచిస్తుందని, ప్రజల గురించి కాదని అన్నారు. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాలు కూడా అక్రమ వలసదారులను తమ భూభాగాల నుంచి బహిష్కరిస్తున్నాయని, కానీ మన దేశంలో కొన్ని గ్రూపులు ఉద్దేశపూర్వకంగా అక్రమ వలసదారులకు రక్షణ కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అక్రమ వలసదారుల గురించి మాట్లాడే నేతల్ని దేశ యువత ఎలా అంగీకరించగలదని ప్రశ్నించారు. చొరబాటుదారులు వారి ఉద్యోగాలు, జీవనోపాధిని లాక్కుంటున్నారని, గిరిజనుల భూమిని లాక్కుంటున్నారని, మన కుమారులు-కుమార్తెల భద్రత, భవిష్యత్తుకు ముప్పు సృష్టిస్తున్నారని అన్నారు. తృణమూల్ దాని మిత్రపక్షాలు అవినీతికి పాల్పడ్డాయని ఆరోపించారు. "కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, లేదా వామపక్షాలు అయినా, వారు దశాబ్దాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారని వారంతా తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే పనిచేశారని ఆరోపించారు.

# భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు

● తొలి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం సిద్ధమైందని పీయూష్ గోయల్ ప్రకటన

4, 5 రోజుల్లో జాయింట్ స్టేట్‌మెంట్- మార్చి మధ్యలో లీగల్ అగ్రిమెంట్



న్యూఢిల్లీ : భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన సంయుక్త ప్రకటనపై మరో నాలుగైదు రోజుల్లో సంతకాలు జరిగే అవకాశముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ప్రకటన ద్వారా ఇరుదేశాల మధ్య వాణిజ్య సహకారానికి స్పష్టమైన దిశా నిర్దేశం కలుగుతుందని తెలిపారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

సంయుక్త ప్రకటన తర్వాత అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అనుకూలంగా టారిఫ్‌లను తగ్గిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేయనున్నట్లు పీయూష్ గోయల్ చెప్పారు. ప్రస్తుతం భారతీయ వస్తువులపై 25 శాతం పరస్పర సుంకం అమలులో ఉంది. అదనంగా రష్యా క్రూడ్ ఆయిల్ కొనుగోళ్ల కారణంగా మరో 25 శాతం అదనపు సుంకం విధిస్తున్నారు. అయితే ఈ సుంకాలను తగ్గించి 18 శాతానికి తీసుకురావాలని అమెరికా నిర్ణయించే అవకాశం ఉందని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే భారత ఎగుమతిదారులకు పెద్ద ఉపశమనమే అంశంగా మారనుంది. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, ఫార్మా, ఇంజినీరింగ్ గూడ్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు గణనీయమైన లాభం చేకూరే అవకాశముంది.

**లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే :** జాయింట్ స్టేట్‌మెంట్ తర్వాత పూర్తి స్థాయి లీగల్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేయాల్సి ఉంటుందని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. మార్చి మధ్య నాటికి ఆ ఒప్పందం కుదిరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్ తన ఎంఎఫ్‌ఎన్ టారిఫ్‌లు తగ్గించనుందని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు. అమెరికా సుంకాలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా మారుతాయని, భారత్‌లో మాత్రం చట్టపరమైన ప్రక్రియ తర్వాతే అమలులోకి వస్తాయని తెలిపారు. పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమే ఈ ఒప్పందంలో పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి కట్టుబాట్లు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేనని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. అలాగే, కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ కూడా సుంకాలు తగ్గించనున్నట్లు తెలిపారు. ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరపూరకంగా ఉన్నాయని చెప్పారు. ట్రేడ్ డీల్ వల్ల ఇరువైపులా లాభాలే ఉంటాయని అన్నారు.

**వ్యవసాయం, డైరీ రంగాల ప్రయోజనాలను కాపాడేలా! :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 ఫిబ్రవరిలో అమెరికా పర్యటన తర్వాత ఒప్పందంపై చర్చలు వేగం పుంజుకున్నాయి. ఇటీవల మోదీ- డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో కూడా ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. చర్చల సందర్భంగా భారత్ తన సున్నిత రంగాలకు రక్షణ కల్పించిందని పీయూష్ గోయల్ తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం, డైరీ రంగాల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పంద నిబంధనలు రూపొందించామని చెప్పారు. అదే సమయంలో అమెరికాకు ప్రాధాన్యమైన రంగాల విషయంలోనూ పరస్పర అంగీకారంతో ముందుకు సాగామని తెలిపారు. ఈ ఒప్పందంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని భారీగా పెంచాలన్న లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయి. ప్రస్తుతం 191 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించాయి. అదేవిధంగా, అమెరికా విమానాలు, ఇంజిన్లు వంటి రంగాల్లో భారత్ నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు వెళ్లనున్నాయని పీయూష్ గోయల్ తెలిపారు. ఇవే ఒక్కటే 100 బిలియన్ డాలర్లను దాటే అవకాశముందని చెప్పారు.

ట్రేడ్ డీల్ వల్ల ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులు, యువత, తయారీ రంగానికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఫుడ్ ప్రాసెసింగ్, హోలిక వసతులు, పెట్రోకెమికల్ రంగాలు ప్రత్యేకంగా లాభపడతాయని అధికారులు చెబుతున్నారు. మొత్తానికి, త్వరలో వెలువడే సంయుక్త ప్రకటనతో భారత్-అమెరికా వాణిజ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే ఎగుమతులతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది.

## ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్ స్పందన

పశ్చాత్తాపం వ్యక్తంచేస్తున్నానని వెల్లడి



వాషింగ్టన్ : ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆ వ్యవహారంలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ (బీఐశ్రీశ్రీ +ఫవం)కు సంబంధించిన పలు విషయాలు వెలుగుచూశాయి. దీనిపై తాజాగా గేట్స్ స్పందించారు. అతడితో ఉన్న ప్రతీ క్షణానికి చింతిస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆస్ట్రేలియా మీడియా సంస్థతో మాట్లాడారు. "ఎప్‌స్టీన్ కోసం కేటాయించిన ప్రతీ క్షణానికి ఇప్పుడు నేను చింతిస్తున్నాను. అందుకు క్షమాపణలు కోరుతున్నాను. అయితే ఆ ఈ-మెయిల్‌లో ఉన్నది నిజం కాదు. అప్పుడు అతడి ఆలోచన ఏంటో నాకు తెలియదు. ఏదో ఒక రూపంలో అతడు నన్ను టార్గెట్ చేయాలని ప్రయత్నించాడా..?" అని వ్యాఖ్యలు చేశారు. ఆ సెక్స్ కుంభకోణం దర్యాప్తుకు సంబంధించి 30 లక్షల పేజీల ను అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. అందులో గేట్స్‌కు సంబంధించిన ఓ విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన రష్యన్ మహిళలతో లైంగిక సంబంధాలు నెరిపారని.. అందువల్లే ఆయన సుఖవ్యాధుల బారినపడ్డారని ఎప్‌స్టీన్ ఆరోపణలు చేశారు.

**ఎప్‌స్టీన్ ఫైల్స్ వల్లే బిల్‌గేట్స్‌తో బంధం ముగిసింది: మిలిందా** 2013లో తనకి తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో అతడు ఈ విషయాలు ప్రస్తావించాడు. ఆ విషయం బయటపడకుండా ఉండేందుకు ఆయన మిలిందా (గేట్స్ మాజీ భార్య) కు రహస్యంగా ఇచ్చేందుకు యాంటీబయాటిక్స్‌ను అడిగారని రాసుకొచ్చాడు. ఆ పరిణామాల తర్వాత తనతో ఉన్న ఆరేళ్ల స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నాడని ఎప్‌స్టీన్ వెల్లడించాడు. అయితే ఈ-మెయిల్‌లోని అంశాలను గేట్స్ బృందం ఖండించింది. ఇదిలాఉంటే.. ఈ ఫైల్స్ విడుదల తర్వాత మిలిందా స్పందించిన సంగతి తెలిసిందే. "నా వివాహంలో ఎంతో బాధించే కొన్ని విషయాలు ఉన్నాయి. ఇప్పుడు బయటకు వచ్చిన వాటిపై సమాధానం ఇవ్వాల్సింది బిల్‌గేట్స్. నేను కాదు. బాధిత మహిళలకు న్యాయం లభిస్తుందని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ బిల్‌గేట్స్ - మిలిందా (బీఐశ్రీశ్రీ ఱ వీవశ్రీఱఅఱు +ఫవం) దంపతులు 2021లో విడాకులు తీసుకున్నారు. ఎప్‌స్టీన్‌తో గేట్స్‌కు సంబంధాలు ఉండడం నచ్చని మిలిందా ఆయన నుంచి విడాకులు తీసుకున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి.

# అమెరికా 'ఫోర్జ్'కు భారత్ మద్దతు

● మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తర్వాతే ట్రేడ్ డీల్ ● - కొన్ని దేశాల అదుపులోనే రేర్ ఎర్త్ మినరల్స్ ఉండటం రిస్క్ ● భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

- అందుకే అమెరికా ఫోర్జ్‌కు మద్దతు- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

న్యూఢిల్లీ : అరుదైన ఖనిజ నిక్షేపాలకు సంబంధించి అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత మద్దతు ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ వెల్లడించారు. ఇటీవలే భారత్ భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రస్తుతం ఇరుపక్షాలు తుది మెరుగులు దిద్దుతున్నాయని ఆయన తెలిపారు.

'2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' పేరుతో వాషింగ్టన్ డీసీలో అమెరికా విదేశాంగ శాఖ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఎస్ జై శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ఆయన భేటీ అయ్యారు. ద్వైపాక్షిక అంశాలు, వాణిజ్యం, ఇంధన ఒప్పందాలు, ఇండో పసిఫిక్ పరిస్థితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై వారు చర్చించారు.

**మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ తర్వాతే ట్రేడ్ డీల్**

భారత ప్రధాని మోదీ, అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారు. ఆ తర్వాతే ఇరుదేశాల ట్రేడ్ డీల్‌పై ప్రకటనలు వెలువడ్డాయని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ చెప్పారు. ట్రేడ్ డీల్‌పై జరిగిన చర్చల వివరాలు ప్రకారం ప్రస్తుతం ఒప్పందం రూపకల్పన ప్రక్రియ జరుగుతోందన్నారు. వాస్తవానికి ఆ అంశం తన పరిధిలోకి రాదని, దాన్ని భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చూస్తున్నారని చెప్పారు. భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం ఎలా జరిగింది, విపులమైన వివరాలను పీయూష్ గోయల్ క్లియర్‌గా చెప్పగలరని ఆయన పేర్కొన్నారు. ఎందుకంటే అమెరికా ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పీయూష్ గోయల్ నేరుగా పాల్గొన్నారని జైశంకర్ తెలిపారు. త్వరలోనే ఈ ట్రేడ్ డీల్‌పై ఇరుదేశాల అధికారిక ప్రకటనలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు.

**ఫోర్జ్ కార్యక్రమానికి భారత్ మద్దతు**

"భారత్, అమెరికా ద్వైపాక్షిక సహకారంపై నేను, మార్కో రూబియో చర్చించాం. ఇండో పసిఫిక్ పరిస్థితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపైనా మాట్లాడుకున్నాం. ఈ ఏడాది అమెరికా, భారత్ పరస్పరం ఏమేం ఆశిస్తున్నాయి అనే దానిపైనా డిస్కస్ చేశాం. నేను ప్రత్యేకించి '2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' సదస్సుకు హాజరయ్యేందుకు వాషింగ్టన్ డీసీకి వచ్చాను. దాదాపు 50 దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అరుదైన ఖనిజ నిక్షేపాలపై ఇక్కడ చాలా ఫలవంతమైన, అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయి. అన్ని ప్రపంచ దేశాలకు అరుదైన ఖనిజ నిక్షేపాల లభ్యత ఉండేలా చూసేందుకు బుధవారం (ఫిబ్రవరి 4న) అమెరికా ప్రారంభించిన ఫోర్జ్ కార్యక్రమానికి భారత్ మద్దతు ఉంటుంది" అని '2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' సదస్సులో జై శంకర్ పేర్కొన్నారు.

**కొన్ని దేశాల అదుపులోనే రేర్ ఎర్త్ మినరల్స్**

ఈ సదస్సుకు ముందు మీడియాతో మాట్లాడుతూ అరుదైన ఖనిజ నిక్షేపాలపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కీలకమైన నిక్షేపాల సప్లై వ్యవస్థలు కొన్ని దేశాల అదుపులోనే ఉండటం ఆందోళనకర అంశమని ఆయన పేర్కొన్నారు. ఈ ముప్పును తగ్గించేందుకు ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలన్నారు. ఈ రిస్క్‌ను తగ్గించేందుకు అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత సహకారాన్ని అందిస్తుందని వెల్లడించారు.



**అమెరికాలో ఆర్థిక మంత్రితోనూ జైశంకర్ భేటీ**

ఇక అమెరికా పర్యటన వివరాలతో భారత విదేశాంగ మంత్రి జై శంకర్ ఒక ట్వీట్ కూడా చేశారు. అన్ని దేశాలకూ అరుదైన ఖనిజ నిక్షేపాల లభ్యత ఉండేలా చేసేందుకు ప్రపంచ దేశాలన్నీ సహకరించుకోవాలన్నారు. ఈ దిశగా ఇటీవలే 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను, 'రేర్ ఎర్త్ కారిడార్స్'ను భారత ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్‌తోనూ తాను సమావేశం అయ్యానని తెలిపారు. మొత్తం మీద తన రెండు రోజుల అమెరికా పర్యటన అర్థవంతంగా, ఫలవంతంగా జరిగిందన్నారు.

## బొగ్గుగనిలో పేలుడు..

10 మంది కూలీల మృతి

జైంతియా: మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం..గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది.మేఘాలయలో ర్యాట్‌హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలరు.




# డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు

● ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● బీసీల పట్ల చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి నిదర్శనమే ఈ నిర్ణయం ● రాష్ట్ర అధ్యక్షులు ఏపీ బీసీ సంఘం డాక్టర్ ఎన్ మారేష్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎన్.మారేష్ పేర్కొన్నారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం కుల సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారం పది రోజుల్లో కుల గణన నిర్వహణ కోసం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం ఎన్నికల హామీల్లో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నా హామీ మేరకు కుల గనుల ప్రక్రియకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయటం బీసీల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలియజేస్తున్నాం రాష్ట్రంలో కులగనున జరిగినప్పుడు మాత్రమే బీసీ కులాలకు సామాజిక న్యాయం జరుగుతుంది బడ్జెట్ కేటాయింపుల్లో కానీ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో గాని, స్థానిక సంస్థల ఎన్నికలలో గాని బీసీలకు వాటా జనాభా ఆధారంగా నిర్ణయిస్తారు కాబట్టి కుల గణన తప్పనిసరి దాదాపు బ్రిటిష్ వారి కాలంలో 90 సంవత్సరాల క్రితం కుల గణన జరిగింది నేటికి కులాలు లెక్కలు గుణాత్మకంగా లేకపోవటం వలన బీసీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాగా ఉంది కుల గణన ప్రక్రియ ప్రారంభానికి ముందు కుల సంఘాలను రాజకీయ పార్టీలను పిలిచి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నాం రాబోయే రోజుల్లో కుల గణన ప్రక్రియకు సంబంధించి 140 కులాలకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాం రాబోయే బడ్జెట్ సమావేశాల్లో బీసీ కార్పొరేషన్లకు వారి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నాం పూర్తిస్థాయిలో బీసీ కార్పొరేషన్ లో ప్రకటించాలని కోరుతున్నాం ఈ సమావేశంలో పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీల స్వరాజ్యమే లక్ష్యం

● మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలి
● పార్టీలకు అతీతంగా బీసీల ఐక్య పోరాటం
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు తమ రాజకీయ సత్తాను నిరూపించుకోవాలని, బీసీలను గెలిపించడమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీలు జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో గెలిచే సత్తా చూపినప్పటికీ, రాజకీయ పార్టీలు కావాలని బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. "ఈసారి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలే కేంద్రబిందువుగా మారాలి. పార్టీలు ఎవరు టికెట్లు ఇచ్చినా, ఇవ్వకపోయినా బీసీలను గెలిపించుకోవడమే లక్ష్యం. బీసీల రాజకీయ హక్కుల కోసం ఇది తుది పోరాటం కావాలి" అని స్పష్టం చేశారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం టికెట్లు కేటాయించకపోతే, ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అన్ని బీసీ సంఘాలు, సామాజిక వర్గాలు, యువత ఒక్క తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

"స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు గెలిస్తేనే భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయిలో బీసీల రాజకీయ బలం పెరుగుతుంది. అందుకే ఈ ఎన్నికలు బీసీలకు కీలక మలుపు" అని తెలిపారు.

ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, బీసీ ఐక్యత సభలు నిర్వహించనున్నట్లు గవ్వల భరత్ కుమార్ వెల్లడించారు. ఈసారి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలే విజేతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## లాయర్ స్వప్న ఉదంతం బాధ కలిగించింది

● ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి
● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో లాయర్ స్వప్న ఉదంతం బాధ కలిగించిందని, కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. గురువారం హత్యకు గురైన స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యాయవాది అయిన స్వప్న త్వరలోనే పెళ్లి చేసుకుందామని, కానీ ఈ లోపే కుటుంబ సభ్యుల చేతిలోనే హత్యకు గురికావడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. అయితే స్వప్న ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సరే పోలీసులు పట్టించుకోలేదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటే ఇంత దారుణం జరిగేది కాదని అన్నారు. అన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని అన్నారు. హైదరాబాద్ కు కూతవేటు దూరంలోనే ఇలాంటి సంఘటన జరిగిందని, దుండగులకు పోలీసులంటే భయం లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో కూడా మహిళలపై నేరాలు తీవ్రంగా పెరిగిపోయాయని, గన్ తో బెదిరించి డబ్బులు తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టి పోలీసులకు సీరియస్ గా ఆర్డర్స్ ఇవ్వాలని అన్నారు. లాయర్ల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అనే బిల్లుకు గతంలో సవరణలు చేశారు. కానీ రెండేళ్లుగా ఆ బిల్లును పెండింగ్ లో పెట్టారని తెలిపారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి : అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లును పాస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి మూడు నెలలలోపు నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. నలుగురు నిందితుల్లో ఒకరిపై గతంలోనే హత్యాయత్నం కేసు ఉందని, నిందితులకు త్వరితగతిన శిక్షపడకుంటే నేరస్థులకు భయం లేకుండాపోయిందని, స్వప్న కుటుంబ సభ్యుల్లో ఇద్దరు పెద్దవాళు ఉన్నారని, వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని తెలిపారు. హైదరాబాద్ లో గతేడాది జరిగిన అగ్నిప్రమాదాల్లో 22 మంది చనిపోయారు.

# సిగ్గుతో తల దించుకుంటున్నా



ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ ప్రభుత్వ చేతకాని తనానికి సంవత్సరన్నర గా ఈ పని చేయించలేక పోయినందుకు ఒక ఎంపీగా సిగ్గుతో తలదించుకుంటునాన్నని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మారేడుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ కోసం ధర్నా చేస్తున్న వారికి మద్దతుగా ధర్నాలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఇది ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు, ఇది మొద్దు ప్రభుత్వం అని ఆరోపించారు. దుర్మార్గమైన ప్రభుత్వం. ప్రజల జీవితాలతో ఆడుకొనేవాడు, కన్నీళ్లు చూసేవాడు బాగుపడదన్నారు. వాళ్ళకి తిట్టే, కొట్టే శక్తి లేకపోవచ్చు కానీ శపించే శక్తి ఉంటుందన్నారు. ఇది ఒక దిక్కుమాలిన ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. ఎవరికి వారు మోనార్కులు అయ్యారని, ప్రజలన్నా, ప్రజాప్రతినిధులన్నా గౌరవం లేదు. కళ్లునెత్తికి ఎక్కాయన్నారు. సంవత్సర కాలంగా ఈ బస్తీకి వచ్చి వెళ్తున్నాను అన్నారు. తన 25 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇంత దిక్కుమాలిన పరిస్థితి ఎప్పుడు చూడలేదన్నారు. సమస్య పరిష్కారం చేసే బాధ్యత లేకుండా పోయిందని 2017 లో ఈ ఇల్లు కట్టడం పూర్తి అయ్యిందన్నారు. ఆ నాడు భూమి ఇచ్చిన పేదవారికి ఇచ్చిన హామీ మేరకు ఇల్లు ఇచ్చే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు.

ఎన్నిసార్లు అడిగినా కలెక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. ఈ శాఖ మంత్రికి చెప్పినా పని కాలేదు. ఇంచార్జ్ మంత్రి పొన్నం కూడా ఏమీ చేయలేదన్నారు. ఈ ప్రభుత్వానికి సిగ్గు లేదని, ఒక ఎంపీగా కలెక్టర్ ఆఫీస్ లో ధర్నాకు నేను కూడా పోయా వారం రోజుల్లో చేస్తా అన్నారు. ఇంత నిస్సహాయతలో ఉన్న ప్రభుత్వాన్ని భరిస్తున్నాం అని ఆయన అన్నారు. మీ ప్రభుత్వంకు పంచే కెపాసిటి ఉందా లేదా తేల్చిచెప్పండి. వీళు ్య మందే ఉండవచ్చు కానీ వీరి కన్నీళ్లకు తెలంగాణ ప్రజల మద్దతు ఉంది. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలానే విర్రవీగింది. కేంద్రం రెండున్నర లక్షల ఇళ్లు ఇస్తే కట్టి పేదలకు ఇచ్చే దమ్ము లేదు. కట్టిన వాటిలో ఒక్క దగ్గర కూడా సదుపాయాలు లేవన్నారు. మొండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొణతం దీపికా నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మెంబెర్ నర్మద మల్లికార్జున్, మొండమార్కెట్ డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ జితేందర్ గుప్తా, కంటైన్మెంట్ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ ఆనంద్, బీజేపీ సీనియర్ నాయకులు వీకే మహేష్, పిట్ల నగేష్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 నియామకాలపై సింగిల్ జడ్జి తీర్పు రద్దు

● ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టు చేసిన సీజే ధర్మాసనం ఊరట
● మెయిన్స్ జవాబు పత్రాలు మళ్లీ మూల్యాంకనం చేయాలన్న సింగిల్ జడ్జి ● సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థుల అప్పీలుపై ధర్మాసనం తీర్పు ● తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు
● ఇప్పటికే 562 మందికి నియామక పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఇవాళ భారీ ఊరట లభించింది. నియామకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్ మూల్యాంకనం చేయాలని గతంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభుత్వం నియామక పత్రాలను అందజేసింది.

హైకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్రెడ్డి : గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్-1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు.

ఇవీ కేసు పూర్వపరాలు : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ను జారీ చేసింది. 2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లిష్తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది.

అయితే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్లో జవాబు పత్రాల మూల్యాంకనం, ఎగ్జామ్ సెంటర్ల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ చేపట్టి తీర్పును వెలువరించారు. ఆన్సర్ పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు.

సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సీజే ధర్మాసనం : అభ్యర్థుల పిటిషన్లపై విచారణ ముగిసిన తరువాత జవాబు పత్రాలు తిరిగి మూల్యాంకనం చేయాలని లేకుంటే మరోసారి పరీక్ష నిర్వహించాలంటూ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం కొద్ది రోజుల క్రితం తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ అప్పీలు చేయగా సింగిల్ జడ్జి తీర్పు అమలును హైకోర్టు నిలిపివేసింది. దీంతో కమిషన్ తుది ఎంపికకు సంబంధించిన ఫలితాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గ్రూప్-1 పోస్టుల నియామకాలు చేపట్టడం ఇదే తొలిసారి. తుది ఎంపికలు హైకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని టీజీపీఎస్సీ ప్రకటించింది.

మెయిన్స్ జవాబు పత్రాలు మరోసారి మూల్యాంకనం చేయాలని హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పుపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థుల అప్పీల్ చేశారు. గతంలో విచారణ జరిపిన ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీంతో గ్రూప్-1కు ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు భారీ ఊరట లభించినట్లయింది. గ్రూప్-1 నియామకాలకు సంబంధించి సుదీర్ఘ కాలంగా సాగుతున్న కేసులో తాజాగా హైకోర్టు తీర్పుతో ఎంపికైన అభ్యర్థుల భవితవ్యంపై అనిశ్చితి తొలగిపోయింది.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న నేతకు బిఆర్ఎస్ టికెట్

● మాధవరెడ్డిని చేర్చుకుని బీసీలకు బిఆర్ఎస్ ద్రోహం
● మాధవ రెడ్డికి అండగా కేసీఆర్, కేటీఆర్ అని తేలిపోయింది
● నమ్మించి ద్రోహం చేసిన పార్టీని బీసీలు రాజకీయంగా బొంద పెడతారు ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ సమాజం సుదీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు జరగకుండా నిలువునా అడ్డుకున్న రెడ్డి జాగృతి నాయకుడు బుట్టెంగారి మాధవరెడ్డి మొన్నటితో ముసుకు తొలగిందని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నందుకు ప్రతిఫలంగా టిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ పదవ వార్డు కౌన్సిలర్ గా టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చిందని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ జేఏసీ నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి చట్టం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం జీవో నెంబర్ తొమ్మిది విడుదల చేసిందని, ఈ జీవో తో బీసీల కు 42 శాతం సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు ఎంపీటీసీలు జడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలు దక్కుతవాయని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఎంతో సంబరపడ్డారని కానీ బీసీల ఆశలను అడియాసలు చేస్తూ బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి రెడ్డి జాగృతికి చెందిన బుట్టెం గారి మాధవరెడ్డి అనే వ్యక్తి రాత్రికి రాత్రి హైకోర్టు సుప్రీంకోర్టుల ద్వారా బీసీ రిజర్వేషన్లు అడ్డుకొని 42 శాతం రిజర్వేషన్ల జీవోను రద్దు చేయించారని అని తెలిపారు. 60 శాతం జనాభా ఉన్న బీసీల నోట్లో మట్టి కొట్టి తినే కంచంలో మన్ను పోసిన మాధవరెడ్డి వెనుక ఏ శక్తి ఉందో తేలాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజం రోడ్లెక్కిందని చివరికి రాష్ట్ర బందు జరిపి ఉద్యమాన్ని ఉధృతం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఇలాంటి సందర్భంలో బుట్టం గారి మాధవరెడ్డి ముసుగు తొలగిందని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ఆదేశాలతో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాధవరెడ్డికి గులాబీ కండువా కప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నందుకు బహుమానంగా టిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేయడానికి బి ఫామ్ ఇచ్చారని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు ఆధారాలు చూపించారు.

ఇన్ని రోజులు రాము బీసీ రిజర్వేషన్లకు మద్దతు అంటూ నమ్మబలికిన టిఆర్ఎస్ బీసీల ద్రోహిని తమ పార్టీలోకి చేర్చుకుని బీసీ సమాజానికి తాము బీసీలకు వ్యతిరేకం అని సందేశం ఇచ్చిందని ఆయన తెలిపారు టిఆర్ఎస్ పెద్దలు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులకు తెలవకుండా బుట్టెం గారి మాధవరెడ్డిని మాజీ మంత్రి మల్లారెడ్డి గులాబీ కండువా కప్పడని, ఒకవేళ వారికి తెలవకుండా పార్టీలోకి చేర్చుకుంటే బీసీలపై ఏమాత్రం టిఆర్ఎస్కు చిత్తశుద్ధి ఉన్న మాధవరెడ్డిని 48 గంటల్లోగా ఆ పార్టీ నుండి బహిష్కరించాలని లేదంటే బీసీ రిజర్వేషన్లను మాధవరెడ్డి ద్వారా అడ్డుకున్నది టిఆర్ఎస్ పార్టీని నేనని దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆయన సవాల్ విసిరారు. ఒకవైపు అసెంబ్లీలో బిల్లుకు చట్టానికి మద్దతు ఇస్తూనే ఇంకొక వైపు మాధవరెడ్డి ఇలాంటి బీసీ వ్యతిరేకుల కు టిఆర్ఎస్ పార్టీ పెంచి పోషిస్తుందని, కోర్టులలో బీసీలకు వ్యతిరేకంగా కేసులు వేయడానికి టిఆర్ఎస్ పార్టీ అన్ని వనరులను సమకూర్చుతుందని అతనికి టికెట్ ఇవ్వడం ద్వారా బీసీ సమాజానికి తెలిసిపోయిందని ఆయన వెల్లడించారు.

టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఇప్పటికైనా గ్రహించి కెసిఆర్ కేటీఆర్ ల పై ఒత్తిడి పెంచి మాధవరెడ్డి లాంటి బీసీ ద్రోహులను టిఆర్ఎస్ పార్టీకి దూరంగా పెట్టాలని, లేకుంటే టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు కూడా మాధవ రెడ్డికి మద్దతు ఇచ్చిన వాళ్లే అవుతారని ఆయన హెచ్చరించారు. టికెట్ కేటాయింపు పై కేసీఆర్ కేటీఆర్ లు 48 గంటల్లోగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిఆర్ఎస్ కార్యాలయం ముందు ధర్నాలు చేపడతామని, అప్పుడు కూడా దిగిరాకపోతే టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి బీసీల ద్రోహుల పట్టిక టీఆర్ఎస్ ను ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ను రాజకీయంగా బొంద పెట్టడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జేఏసీ కో చైర్మన్ దిటి మల్లయ్య, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వా గారు అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ కోఆర్డినేటర్ గజ్జల సత్యరాజ్ గౌడ్, సంధ్యారాణి, పాలకూరి కిరణ్, సందీప్ ముదిరాజ్, ఇంద్రం రజక, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల చందు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ స్టేషన్‌కు కనీసం ఒక బీఎల్ఏను నియమించాలి

రాజకీయ పార్టీలను కోరిన తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రానున్న ప్రత్యేక సుదీర్ఘ సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -- ఎస్ఐఆర్)ను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణలోని ప్రతి పోలింగ్ స్టేషన్కు కనీసం ఒక బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ)ను నియమించాలని రాజకీయ పార్టీలను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి కోరారు. బూత్ స్థాయిలో బలమైన సమన్వయం ఈ ప్రక్రియకు కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఎల్ఏలను సాధ్యమైనంతవరకు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని స్థానికుల నుంచే ఎంపిక చేయాలని, వారు బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమస్యల సకాల పరిష్కారం కోసం ప్రతి పోలింగ్ బూత్కు కనీసం ఒక బీఎల్ఏ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని, మిగతా రాష్ట్రాలు---తెలంగాణ సహా---వాటికి సంబంధించిన షెడ్యూల్ ఏప్రిల్--మే 2026 మధ్య ప్రకటించే అవకాశం ఉందని సీఈఓ వివరించారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత సమయం పరిమితంగా ఉండటంతో రాష్ట్రంలో ముందస్తు సన్నాహక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ సన్నాహక చర్యల్లో భాగంగా, 2025 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను 2002 ఎస్ఐఆర్లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్టాప్ మ్యాపింగ్ చేపట్టామని తెలిపారు. అనంతరం ఫీల్డ్ స్థాయి మ్యాపింగ్ కొనసాగుతుండగా, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధృవీకరించేందుకు బీఎల్ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ సమయంలో ప్రతి పోలింగ్ ప్రాంతాన్ని బీఎల్ఓలు మూడు నుంచి నాలుగు సార్లు సందర్శిస్తారని తెలిపారు. మొదటి సందర్శనలో ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారు. తదుపరి సందర్శనల్లో ముందుగా అందుబాటులో లేని కుటుంబాలను కవర్ చేస్తారు.

# ఓబీసీల సంక్షేమం గాలికేనా..?

● దేశంలో బీసీలు 56శాతానికిపైమాటే
● ప్రత్యేక బడ్జెట్ లేదూ.. మంత్రిత్వ శాఖ లేదు
● కేంద్రంలోని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి ● పార్లమెంటులో బీసీ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః దేశంలో ఓబీసీల సంక్షేమం గాలికేనా.. అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు, దేశంలో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక బడ్జెట్టూ లేదూ..మంత్రిత్వ శాఖ లేదని పేర్కొన్నరు. గురువారం రాజ్యసభలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. కేంద్ర స్థాయిలో ఓబీసీ ల సంక్షేమాన్ని చూసేందుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదు, దేశంలో జనాభాలో 56% మంది ఉన్నారు, ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ/మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు మరియు ఇతర తక్కువ ముఖ్యమైన వ్యవహారాలకు ప్రత్యేక మంత్రి విభాగాలు ఉన్నాయి. ఇటీవల ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ సృష్టించబడింది, కానీ, జనాభాలో 56% ఉన్న బీసీ ల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సమర్థనీయం కాదు. కేంద్ర స్థాయిలో బీసీలకు ఉపాధి, విద్యలో 27% రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. జాతీయ బిసి కమిషన్ మరియు జాతీయ బిసి కార్పొరేషన్ ఉన్నాయి. 15 సంవత్సరాల క్రితం బీసీ. పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నాయి. బిసి రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి. బీసీల అభివృద్ధి కోసం ఉద్దేశించిన అనేక పథకాలు, ప్రాజెక్టులకు వాటి సరైన అమలు కోసం పర్యవేక్షణ అవసరం. ఈ సమయంలో ఈ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఇది మాత్రమే ఈ వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను అందించాలి. స్థాయి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయి, రాష్ట్రాలను పర్యవేక్షించడానికి, సమన్వయం చేయడానికి, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం. బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు, వారి రిజర్వేషన్లు ఈ రోజుల్లో వెలుగుచూస్తున్నాయి. ఈ పరిస్థితులలో, కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ. గత కొన్ని దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రత్యేక శ్రద్ధతో వేగవంతమైన అభివృద్ధి కోసం బీసీల అభివృద్ధి మరియు అభ్యున్నతి కోసం స్థాయిని ఏర్పాటు చేయాలి అని కృష్ణయ్య పేర్కొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ ఆసుపత్రికి

● ఎన్ఏబీహెచ్ ఎంట్రీ-లెవల్ గుర్తింపు
● వైద్య సేవా ప్రమాణాల మెరుగుదలకు మరింత కృషి
● తార్నాక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజా మూర్తి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ నుండి గుర్తింపు పొందింది. నాణ్యమైన వైద్య సేవలు, రోగి ఆరోగ్య భద్రతను నిర్ధారించే దిశగా ఆసుపత్రి చేస్తున్న నిరంతర కృషికి ఇదొక మైలురాయిగా నిలువనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆసుపత్రిలో మెరుగైన మౌలిక సదుపాయాల, వైద్య సేవల బలోపేతం, సేవా ప్రమాణాల మెరుగుదల కోసం కృషి చేస్తోంది. అధునాతన అత్యవసర, క్రిటికల్ కేర్ సేవలు, మాడ్యులర్ సూపర్ స్పెషాలిటీ ఆపరేషన్ థియేటర్లు, పూర్తిస్థాయి క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు, వివిధ రకాల చికిత్స సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సదుపాయాలు రోగులకు సమయానుకూలంగా, సురక్షితంగా, ప్రత్యేక వైద్య సేవలను అందించడానికి సహాయపడుతున్నాయి. ఆసుపత్రి విద్యా, శిక్షణ కార్యక్రమాలను కూడా విస్తరించింది. 100 సీట్ల బీఎస్సీ నర్సింగ్ కళాశాల, వృత్తి విద్యా కళాశాల, శస్త్రచికిత్స, ఆర్థోపెడిక్స్ మరియు జనరల్ మెడిసిన్లో డీఎన్బీ పీజీ కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. ఇవి నైపుణ్యంతో కూడిన ఆరోగ్య సేవా సిబ్బందిని తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ధృవీకరణ నాణ్యమైన ఆరోగ్య సేవలు, రోగి భద్రత, నైతిక వైద్య పద్ధతులు, మెడికో-లీగల్ అనుసరణ పట్ల ఆసుపత్రి యొక్క కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులు, వారి అర్హులైన ఆధారితులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన సురక్షిత వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి నిరంతరం కృషి చేస్తోంది.

ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మరియు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ మూర్తి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ పి. శ్రీనివాస్ , ఇతర వైద్య బృందాన్ని వైస్ చైర్మన్ ఓ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. నాగి రెడ్డి గారు అభినందించారు. వైద్యుల సమష్టి కృషి, పట్టుదల, అత్యుత్తమైన ఆరోగ్య సేవల్ని సాధించాలనే అచంచలమైన సంకల్పానికి ఇది నిదర్శనం అని కొనియాడారు. టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు, అర్హులైన వారి కుటుంబ సభ్యులకు మరింత మెరుగైన వైద్య సేవల్ని కొనసాగించాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన సర్టిఫికేషన్ పొందడం చాలా సంతోషంగా ఉందని, ఇది అందరి కృషితోనే సాధ్యమైందని తార్నాక ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శైలజామూర్తి పేర్కొన్నారు. మెరుగైన వైద్య సేవలు, నాణ్యత ప్రమాణాలకు ఇది ఒక గుర్తింపుగా నిలుస్తుందని అన్నారు. ఎంట్రీ లెవల్ సర్టిఫికేషన్ విశ్వసనీయతను పెంచుతుందని, అంతర్గత ప్రక్రియలను బలోపేతం చేయగలదంటూ ఆసుపత్రి పరిశుభ్రతను కాపాడుకోవడంలో సిబ్బంది సహకారాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులోనూ ఇదే రకమైన సహకారం అందిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న టీపీటీఎఫ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యాన ఈ రోజు న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నా లో తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా లో అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలువెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎన్పీఎస్/యుపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలన్నారు. శాస్త్రీయదృక్పథం లేని, లౌకిక విలువలకు తావులేని , చరిత్రపాఠ్యాంశాలను వక్రీకరించే నూతన జాతీయ విద్యా విధానం ఎన్ యు పి 20 20 రద్దు 2020 రద్దు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని కోరారు. హేతుబద్ధీకరణ పేరట పాఠశాలల మూసివేతను, పాఠశాలల విలీన ప్రక్రియని నిలిపివేయాలన్నారు.



# మణిపూర్ మంటలాగేనా?

## కొత్త సిఎంగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణం
## రాష్ట్రపతి పాలన నుంచి మణిపూర్ కు విముక్తి

**మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ పగ్గాలు చేపట్టారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేసిన విషయవ విదితమే. తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభ పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికోవటంతో్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నికకు మార్గం సుగమమైంది. ఖేమ్‌చంద్ సింగ్ గురించి ఓ సారి పరికిస్తే....**

మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ పగ్గాలు చేపట్టారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేసినవిషయవ విదితమే తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభ పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికోవటంతో 2 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నికకు మార్గం సుగమమైంది. ఖేమ్‌చంద్ సింగ్ గురించి ఓ సారి పరికిస్తే....దాదాపు ఏడాది కాలంగా జాతుల మధ్య ఘర్షణలు, అశాంతితో అట్టుడికిన మణిపుర్ రాష్ట్రం ఇప్పుడు ఒక కొత్త రాజకీయ మలుపును సంతరించుకుంది. మైతేయి, కుకీ సామాజిక వర్గాల మధ్య తలెత్తిన హింసాత్మక ఘటనల కారణంగా రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రపతి పాలన కొనసాగిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ జాతీయ నాయకత్వం కొన్నిరోజులుగా న్యూఢిల్లీలో కసరత్తు చేసింది. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర నాయకత్వం విస్తృత స్థాయి చర్చలు జరిపింది. అనంతరం మణిపూర్ శాసనసభా పక్ష నేత ఎన్నిక కోసం కేంద్ర పరిశీలకునిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను నియమించగా ఆయన శాసనసభ్యులందరితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం శాసనసభా పక్ష నేతగా ఖేమ్ చంద్ సింగ్ ఎన్నికయ్యారు.



## అసెంబ్లీలో బలా బలాలు



మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం 37 మంది భాజపా ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనల్ పీపుల్స్ పార్టీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్, నాగా పీపుల్స్ ఫ్రంట్‌ల నుంచి ఐదుగురు చొప్పున, కుకీ పీపుల్స్ అలయన్స్ నుంచి ఇద్దరు, జేడీయూ నుంచి ఒకరు, ముగ్గురు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

ఈ శాసనసభాపక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఖేంచంద్, రాష్ట్రంలో స్తంభించిపోయిన పాలనా యంత్రాంగాన్ని తిరిగి పట్టాలెక్కించే బాధ్యతను భుజానికెత్తుకున్నారు. బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో కేమ్‌చంద్‌ను తమ నాయకుడిగా బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు.

**: ఎవరీ ఖేమ్‌చంద్..?**

మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తొలిసారి 2017 ఎన్నికల్లో గెలిచిన ఆయనకు స్పీకర్ పదవి వరించింది. ఐదేళ్ల పాటు పూర్తికాలం స్పీకర్‌గా కొనసాగారు. మళ్లీ 2022 మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించారు.బీరేన్ సింగ్ ప్రభుత్వంలో పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు. 2025 ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించేంత వరకూ ఆ పదవులను ఆయన సమర్ధవంతంగా నిర్వహించారు.



**తైక్వాండోలో ఫిఫ్త్-డాన్ బ్లాక్‌బెల్ట్ :** రాజకీయాలతోపాటు మార్షల్ ఆర్ట్స్ పట్ల సింగ్‌కు ఆసక్తి మెండు. 2025 డిసెంబర్‌లో సియోల్‌లో గ్లోబల్ ట్రెడిషనల్ తైక్వాండో ఫెడరేషన్ నిర్వహించిన సంప్రదాయ తైక్వాండోలో ఫిఫ్త్-డాన్ బ్లాక్‌బెల్ట్‌ను ఆయన అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయుడిగా నిలిచారు.

**ప్రజల్లో అసంతృప్తి :** ముఖ్యమంత్రి పదవి ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పనులు, పరిపాలనా నిర్ణయాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితి ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. ఇప్పుడు కొత్త ముఖ్య మంత్రి బాధ్యతలు చేపట్టడం ద్వారా పరిస్థితులు చక్కబడతాయని విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ హైకమాండ్ ఈ నిర్ణయాన్ని తీసుకోవడంలో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఖేమ్‌చంద్ సింగ్ నాయకత్వంలో పార్టీ రాష్ట్రం లో



మరింత బలపడుతుందని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇక, మణిపుర్ ప్రస్తుత శాసనసభ పదవీ కాలం 2027 వరకు ఉంది. మణిపూర్ అసెంబ్లీలో 60 మంది సభ్యులు ఉండగా.. ప్రభుత్వం కొనసాగేందుకు మ్యాజిగ్ ఫిగర్ 31గా ఉంది. అయితే బీజేపీకి ప్రస్తుతం సొంతంగా 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 2022లో జేడీయూ నుంచి బీజేపీలో చేరిన ఐదుగురు ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా మణిపూర్‌లో చోటుచేసుకుంటున్న హింసాత్మక పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఫిబ్రవరిలో సీఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఆ తర్వాత కొద్ది రోజు ల్లోనే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. అయితే దాదాపు ఏడాది తర్వాత అక్కడ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు దిశగా బీజేపీ అడుగులు వేస్తుంది.

**సిఎం ముందు సవాళ్లు బోలెడు :** గత పాలకుల హయాంలో తలెత్తిన విభేదాలను రూపుమాపి, అటు మైతేయి ఇటు కుకీ వర్గాల మధ్య మధ్యవర్తిత్వం వహించగల సమర్థుడిగా ఖేంచంద్‌ను భావించడం వల్లే ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, కొత్త ముఖ్యమంత్రి ముందున్న సవాళ్లు అంత సామాన్యమైనవి కావు. వేల సంఖ్యలో నిరాశ్రయులైన ప్రజలకు పునరావాసం కల్పించడం, రాష్ట్రంలో మళ్లీ హింస ప్రజ్వరిల్లకుండా శాంతిభద్రతలను పటిష్టం చేయడం ఆయన ప్రథమ ప్రాధాన్యతలు. ముఖ్యంగా విచ్ఛిన్నమైన సామాజిక బంధాలను మళ్లీ ముడివేయడం, యువతలో నెలకొన్న ఆందోళనను తగ్గించడం ద్వారానే రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళ్తుంది. ఖేంచంద్ తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో మణిపూర్‌లో మళ్లీ పూర్వ వైభవాన్ని, సోదరభావాన్ని పునరుద్ధరిస్తారని సామాన్య ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**శుభపరిణామం :** ఈ పరిణామాలపై మణిపూర్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే తోక్‌చోమ్ రాధేశ్యామ్ సింగ్ మాట్లాడుతూ... మణిపూర్‌లో ఎన్నికైన ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం ఏర్పడటం శుభపరిణామం అని అన్నారు. ఇది ఎప్పటి నుంచో జరగాల్సి ఉందని చెప్పుకొచ్చారు. ఈ చర్య తీసుకున్నందుక బీజేపీ కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని.. కేంద్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో, యుమ్నం ఖేమ్‌చంద్ నాయకత్వంలోని కొత్త మంత్రివర్గం ఆధ్వర్యంలో తాము ఒక పరిష్కారాన్ని కనుగొంటామని తాను భావిస్తున్నానని చెప్పారు.

ఎం.వి.ఎస్ సత్య – హైదరాబాద్

## మణిపూర్ లో సాధారణ పరిస్తితి నెలకొనేనా?



మణిపూర్‌లో ప్రస్తుతం పరిస్థితులు చక్కబడినట్టు పైకి కనిపిస్తున్నా.. పది రోజుల కిందట తన భార్యను చూసేందుకు నేపాల్ నుంచి వచ్చిన మైతీ వ్యక్తిని దారుణంగా కాల్చి చంపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. భార్యతో సంతోషంగా గడుపుతున్న అతడ్ని.. ముసుగులు ధరించి వచ్చిన కొందరు దుండగులు విచక్షణారహితంగా కాల్చి చంపారు. 024లో గ్రామస్తులపై జరిగిన దాడులతో మణిపూర్ లో హింస ప్రారంభమైంది. ఏప్రిల్ లో ఎన్నికల సమయంలో హింస, బెదిరింపులు చోటు చేసుకున్నాయి. జూన్ లో అసోం సరిహద్దుల్లో జరిగిన హింసతో మణిపూర్ సంక్షోభం మరింత ముదిరింది. ఇది జాతి హింసకు దారి తీసింది. వరుస బాంబు దాడులు, రాకెట్ దాడులతో మణిపూర్ దద్దరిల్లింది. దాడులతో మణిపూర్ ప్రజలు భయం గుప్పిట్లో బతికారు. అల్లర్ల క్రమంలో మణిపూర్ లో శాంతిని నెలకొల్పడంలో అటు కేంద్ర ప్రభుత్వం, అప్పటి సీఎం బీరేన్ సింగ్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి.ఖేమ్ చంద్ సింగ్ నియామకంతో గత ఏడాది నుంచి కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి, పరిపాలనా లోటు ఈ నియామకంతో ముగుస్తుందని ఆశిస్తున్నారు.

## మెయిటీ- కుకీ మధ్య సంఘర్షణ

2023 మేలో, మెయిటీ, కుకీ వర్గాల మధ్య జాతి హింసలు చెలరేగాయి. ఈ ఘర్షణలో ఇప్పటివరకు 260 మందికి పైగా మరణించగా.. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. దీంతో గతేడాది ఫిబ్రవరి 13న, బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది. రెండేళ్లకు పైగా కుకీ, మైతీ తెగల మధ్య ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో ఏడాది కిందట ముఖ్యమంత్రి పదవికి బీరేన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని బీజేపీ నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రిగా కేమ్‌చంద్‌కు అవకాశం కల్పించింది. మణిపూర్ రాష్ట్రానికి రెండో బీజేపీ సీఎం కావటం విశేషం. సీఎం రేసులో బీరేన్ సింగ్ సహా ఐదుగురు పేర్లు వినిపించగా.. కేమ్‌చంద్‌వైపు అధిష్ఠానం మొగ్గుచూపింది. మే 2023లో మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలతో మణిపూర్‌లో హింస చెలరేగి వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మంది నిరాశ్రయలు కాగా.. ఆస్తులు భారీ ఎత్తున ధ్వంసమయ్యాయి.



# దుమ్మురేపిన తిలక్ వర్మ..

## 19 బంతుల్లో 45.. వరల్డ్‌కప్ డ్రీమ్ నిజమైంది!



టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలో దుమ్ము దులిపేశాడు. గతేడాది డిసెంబర్‌లో గాయపడ్డ తిలక్, ఇటీవలే కోలుకొని టీమ్ఇండియా వరల్డ్‌కప్ జట్టుతో చేరాడు. వచ్చీ రాగానే బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో మెరుపులు మెరిపించాడు. 19 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తన రికవరీ గురించి మాట్లాడాడు. తాను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదని అన్నాడు. దీనికి ఎంతగానో తోడ్పడిన బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు తిలక్ థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు బీసీసీఐ అతడు మాట్లాడిన వీడియోను షేర్ చేసింది. 'నిజాయితీగా చెప్పాలంటే, నేను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదు. ఇందుకు బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు ధన్యవాదాలు. ప్రపంచ కప్‌లో ఆడటం నా డ్రీమ్ అని ఎప్పుడూ చెబుతుంటాను. నేను మైదానంలోకి రాగేనే అందరూ 'తిలక్ తిలక్' అని అరుస్తున్నారు. అది నేను అస్సలు ఊహించలేదు. ఆ మూమెంట్?ను నేను నిజంగా ఆస్వాదించా. నేను నడుస్తున్నప్పుడు అది నాకు ఉత్సాహాన్నిచ్చింది. ఇషాన్, అభిషేక్‌తోపాటు మిగిలిన వాళ్లు బ్యాటింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించాను. అందుకే నేనూ భారీ షాట్లు కొట్టగలనని అనిపించింది' అని తిలక్ వర్మ అన్నాడు.'వార్మప్ మ్యాచ్‌కు ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని నేను ఊహించలేదు. స్టేడియం పూర్తిగా నిండిపోయింది. ఇది కేవలం వార్మప్ గేమ్. అయినప్పటికీ అద్భుతంగా అనిపించింది. అందరికీ ధన్యవాదాలు. వాతావరణం నిజంగా అద్భుతంగా ఉంది' అని తిలక్ పేర్కొన్నాడు.

### భారత్ - సౌతాఫ్రికా వార్మప్ మ్యాచ్

వార్మప్ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో టీమ్ఇండియా 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ - అభిషేక్ శర్మ జట్టుకు మంచి పునాది వేశారు. వీళ్ల విధ్వంసానికి టీమ్ఇండియా తొలి ఆరు ఓవర్లలో 80/1కి స్కోర్‌తో పటిష్ఠ స్థితికి చేరుకుంది. ఇషాన్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అన్రీచ్ నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు.ఇక తిలక్ వర్మ (45 పరుగులు: 19 బంతుల్లో; 3X4, 3X6), అక్షర్ పటేల్ (35 పరుగులు నాటౌట్; 23 బంతుల్లో 2X4, 2X6), సూర్యకుమార్ (30 పరుగులు; 16 బంతుల్లో 2X4, 2X6), హార్దిక్ పాండ్య (30 పరుగులు; 10 బంతుల్లో 2X4, 3X6), అభిషేక్ (24 పరుగులు; 18 బంతుల్లో 3X4, 1X6) ఆకట్టుకున్నారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 7 వికెట్లకు 210 పరుగులే చేయగలిగింది. ట్రిస్టన్ స్టబ్స్ (45 నాటౌట్ పరుగులు; 21 బంతుల్లో 1X4, 4X6) టాప్ స్కోరర్. రికిల్‌టన్ (44 పరుగులు; 21 బంతుల్లో 4X4, 3X6) రాణించాడు.

---

### భారత్-పాక్ మ్యాచ్ సస్పెన్స్ మధ్య సూర్య క్లారిటీ..

# మేం ఎప్పుడూ నో అనలేదు!




టీ20 వరల్డ్కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరించిన వ్యవహారంపై టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్థాన్‌తో గ్రూప్ దశలో మ్యాచ్ ఆడడంపై సస్పెన్స్ కొనసాగుతున్నప్పటికీ, వరల్డ్కప్‌కు తమ జట్టు సన్నాహాల్లో ఎలాంటి మార్పు లేదని అన్నాడు. ఈ మేరకు తాజాగా కెప్టెన్ల సమావేశంలో సూర్య మాట్లాడాడు. మరి అతడు ఏమన్నాడంటే?

తమతో ఆడేందుకు పాకిస్థాన్ నిరాకరించినప్పటికీ, భారత్ మాత్రం షెడ్యూల్ ప్రకారమే కొలంబోకు వెళ్తుందని అన్నాడు. ఈ వివాదంతో టీమ్ఇండియాకు ఎలాంటి సంబంధం లేదని అన్నాడు. మా ఆలోచన విధానం చాలా క్లియర్‌గా ఉంది.

వాళ్ల (పాకిస్థాన్)తో మ్యాచ్ ఆడబోమని మేం చెప్పలేదు. వాళ్లే మాతో ఆడేందుకు నిరాకరించారు. కొలంబోకు వెళ్లేందుకు మా ఫ్లైట్ టికెట్లు కూడా ఇప్పటికే బుక్ అయ్యాయి. షెడ్యూల్ ప్రకారమే మేం , తర్వాత నమీబియాతో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ తర్వాత కొలంబోకు వెళ్తాం అని సూర్యకుమార్ అన్నాడు.

**మళ్లీ అదే మాట!**

దీనిపై పాకిస్థాన్ ప్రభుత్వం మరోసారి తాజాగా ప్రకటన చేసింది. భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. రీసెంట్‌గా ఇస్లామాబాద్‌లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు ఆయన వ్యాఖ్యానించారు. టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు.

కాగా, ఈ టోర్నీలో భారత్-పాక్ గ్రూప్ ఏలో ఉన్నాయి.వీటితో పాటు అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఐసీసీ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం భారత్ గ్రూప్ స్టేజ్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 07న , ఫిబ్రవరి 12న నమీబియాతో, ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో, ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో ఆడాల్సి ఉంది

**ఈ మ్యాచ్‌లన్నీ కొలంబో వేదికగా జరగాల్సి ఉంది**

అయితే ఈ టోర్నీలో భారత్‌తో తాము గ్రూప్ స్టేజ్‌లో మ్యాచ్ ఆడబోమంటూ పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల ప్రకటన చేసింది. ఈ నిర్ణయం భారత్‌తో మ్యాచ్‌కు మాత్రమే అని, టోర్నీలో మిగతా జట్లతో షెడ్యూల్ ప్రకారమే ఆడనున్నట్లు పాక్ తెలిపింది. కానీ ఈ నిర్ణయానికి గల కారణాన్ని మాత్రం పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించలేదు. దీనిపై ఐసీసీ మండిపడింది. అయితే ఈ విషయంపై ఐసీసీకి ఇంకా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి అధికారికంగా సమాచారం అందలేదు.

**భారత్ క్రికెట్ జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రింకు సింగ్

**పాకిస్థాన్ క్రికెట్ జట్టు**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ అజామ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సయీమ్ అయూబ్, షాహబ్ ఖాన్, షాహబ్ ఖాన్, షహీన్ ఖాన్ తారిఖ్

**గ్రూప్ దశలో పాకిస్థాన్ ఆడాల్సి మ్యాచ్‌లు**

ఫిబ్రవరి 07- నెదర్లాండ్స్
ఫిబ్రవరి 12- యూఎస్ఏ
ఫిబ్రవరి 15- భారత్
ఫిబ్రవరి 18- నమీబియా

---

### జైషాను కలిసిన ఫిఫా చీఫ్..

## ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు శుభాకాంక్షలు



క్రికెట్ అభివృద్ధికి ఐసీసీ ఛైర్మన్ జైషా అద్భుతమైన కృషి చేస్తున్నారని ఫిఫా అధ్యక్షుడు జియా ఇన్ఫాంటినో కొనియాడారు. ఆయన మిలన్‌లో జైషాను కలిశారు. తాజాగా ఇన్ఫాంటినో ఆ చిత్రాన్ని తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నాడు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో, క్రికెట్ ఉండబోతున్న నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 'ఐసీసీ ఛైర్మన్ జైషాను ఈ రోజు కలవడం నాకు ఆనందంగా ఉంది. క్రికెట్‌ను అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన అద్భుతమైన కృషి ఆదర్శప్రాయం. ఒలింపిక్ క్రీడల్లోకి క్రికెట్ తిరిగి చేరుతున్నందుకు ఆయనకు, అందరికీ శుభాకాంక్షలు. క్రీడలతో ప్రపంచాన్ని ఏకం చేస్తున్నప్పుడు పరస్పర సహకారాలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నా' అని ఇన్ఫాంటినో పేర్కొన్నారు. గతంలో చివరిసారిగా పారిస్ ఒలింపిక్స్ 1900లో క్రికెట్ ఆడారు. ఆనాడు ఫ్రాన్స్‌తో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్‌లో గ్రేట్ బ్రిటన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. మళ్లీ 128 సంవత్సరాల తర్వాత రెండోసారి క్రికెట్ ఒలింపిక్స్‌లో కనిపించనుంది. అయితే ఒలింపిక్ క్రీడలకు అర్హత సాధించే విధానం ఇంకా ఖరారు కాలేదు. జులైలో సింగపూర్‌లో నిర్వహించనున్న వార్షిక సమావేశంలో ఈ విషయమై చర్చించే అవకాశముంది.

### భారత్‌తో మ్యాచ్ ఆడం

## పాక్ మరోసారి ధ్రువీకరణ



టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్, భారత్‌తో మ్యాచ్ ఆడదని పాక్ ప్రధాని షెహబాజ్ మరోసారి ధ్రువీకరించారు. ఇస్లామాబాద్‌లో మంత్రివర్గాన్ని ఉద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'మేం టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమనే విషయంలో చాలా క్లారిటీతో నిర్ణయం తీసుకున్నాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం' అని అన్నారు. కానీ తమ జట్టు భారత్‌తో ఆడకపోవడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు.అయితే పాక్ నిర్ణయాన్ని ఐసీసీ ఇప్పటికే తప్పు పట్టింది. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమంది. ఎంపిక చేసిన మ్యాచ్‌లు మాత్రమే ఆడతామనడం సమంజసం కాదంది. అయినా పాక్ తన పెంకితనం వీడటం లేదు. పొట్టి ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం టీమ్ఇండియాతో పాక్ ఈనెల 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా మ్యాచ్ ఆడాల్సిఉంది. భద్రత కారణాలను సాకుగా చూపుతూ తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ఐసీసీ మీద ఒత్తిడి తీసుకువచ్చింది. అయితే భారత్‌లో భద్రతపరంగా అంతా బాగానే ఉందని నిర్ధరణకు వచ్చిన ఐసీసీ అందుకు ఒప్పుకోలేదు. దీంతో బంగ్లాదేశ్ ప్రపంచకప్ నుంచి తప్పుకొంది. దాని స్థానంలో ఐసీసీ.. స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది. బంగ్లాకు మద్దతుగా పాకిస్థాన్.. పొట్టి ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని చెబుతోంది. అదే జరిగితే పాక్‌పై ఐసీసీ ఆంక్షలు విధించే అవకాశముంది. ఆర్థికంగానూ పాకిస్థాన్ తీవ్రంగా నష్టపోనుంది.

## పెర్ల్ హ్యాట్రిక్ భారత్ ఫైనల్‌కు

- ఫైనల్లోకి భారత్
- 'శాఫ్' అండర్-19 మహిళల చాంపియన్‌షిప్



పొఖారా (నేపాల్): దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాఫ్) అండర్19 మహిళల చాంపియన్‌షిప్‌లో భారత అండర్17 జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన రౌండ్ రాబిన్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 80 గోల్స్ తేడాతో భూటాన్‌ను చిత్తు చేసింది. ఈ ఏడాది చైనా వేదికగా ఏఎఫ్‌సీ అండర్17 ఆసియా కప్ జరగనున్న నేపథ్యంలో... ఈ టోర్నీలో భారత్ అండర్17 బాలికల జట్టును బరిలోకి దింపింది. భారత జట్టు తరఫున పెర్ల్ ఫెర్నాండెజ్ (16వ, 39వ, 41వనిమిషాల్లో) 'హ్యాట్రిక్' గోల్స్‌తో విజృంభించింది. ప్రీతిక బర్మన్ (25వ, 90 నిమిషాల్లో) రెండు గోల్స్‌తో సత్తా చాటగా... అలీషా లింగ్డో (6వ నిమిషంలో), అభిష్ట బాస్నెట్ (10వ నిమిషంలో),దివ్యాణి లిండా (17వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. బుధవారమే జరిగిన మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్ జట్టు 40 గోల్స్ తేడాతో ఆతిథ్య నేపాల్‌పై నెగ్గింది. నాలుగు జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన బంగ్లాదేశ్ 9 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా... భారత్ మూడు మ్యాచ్‌ల్లో 2 విజయాలు, ఒక పరాజయంతో 6 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఆదివారం జరగనున్న ఫైనల్లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం కనబర్చింది. ఆట ఆరంభమైనప్పటి నుంచే మన అమ్మాయిలు వరుస దాడులు చేస్తూ విజృంభించారు. ఆరో నిమిషంలో అలీషా గోల్ కొట్టడంతో భారత్ ఖాతా తెరిచింది. పెర్ల్ ఫెర్నాండెజ్ ప్రథమార్థంలోనే మూడు గోల్స్ కొట్టడంతో మన అమ్మాయిలు పూర్తి ఆధిపత్యం కనబర్చారు. తొలి అర్ధభాగం ముగిసేసరికి భారత్ 70తో నిలిచింది. రెండో అర్ధభాగంలో భారత్ తరఫున ఒక గోల్ నమోదు కాగా... భూటాన్ మ్యాచ్ మొత్తంలో ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది.

---

# ఆర్‌సిబి ఫైనల్లో గెలవాలంటే

### 204 టార్గెట్ పరుగులు చేయాలి









ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు స్మృతి మంధాన, జార్జియా వోల్ భారీ స్కోరు సాధించాల్సి వచ్చింది. గ్రేస్ హారిస్ షాక్ అవుట్ కావడంతో ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సిబి జట్టు తొలి వికెట్ కోల్పోయింది. అంతకుముందు, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ హాఫ్ సెంచరీ, ఆ తర్వాత లారా వోల్వార్ట్, చినెల్లే హెన్రీ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో డబ్ల్యుపిఎల్ 2026 ఫైనల్‌లో ఆర్‌సిబితో జరిగిన మ్యాచ్‌లో డిసి జట్టు స్కోరు 203/4కి చేరుకుంది. జెమిమా 37 బంతుల్లో 57 పరుగులు చేసి సయాలి సత్ఘారేకు వికెట్ ఇచ్చింది. లిజెల్ లీ 8వ ఓవర్‌లో నాడిన్ డి క్లెర్క్‌ను అవుట్ చేసే ముందు ఆకాశాన్ని తాకింది, అరుంధతి రెడ్డి షఫాలి వర్మను ఓడించి ఆర్‌సిబికి చాలా అవసరమైన తొలి పురోగతిని అందించింది. ఇన్నింగ్స్ చివరి బంతికి వోల్వార్డ్ 44 పరుగుల వద్ద రనౌట్ కాగా, హెన్రీ 15 బంతుల్లో 35 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇది ఫైనల్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్కోరు.

# సూర్య సినిమా

## సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస'

'కమిటీ కుర్రోళ్లు' వైవిధ్యమైన కంటెంట్ బేస్డ్ మూవీని నిర్మించి తొలి చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించుకుని సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా అందరి దృష్టిని ఆకర్షించారు నిహారిక కొణిదెల. ఇప్పుడు నిహారిక జీ స్టూడి యోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో నిర్మిస్తోన్న లేటెస్ట్ మూవీ 'రాకా స'.మ్యాడ్ మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో నటుడిగా మెప్పించిన సంగీత్ శోభన్ తొలి సారి సోలో



హీరోగా ఇందులో నటిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా గ్లింప్స్, టైటిల్ మోషన్ పోస్టర్‌కు ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. సంగీత్ శోభన్ సోలో హీరోగా తనదైన కామెడీ టైమింగ్‌తో నవ్విస్తూ మెప్పించబోతున్నాడనే ఎగ్జయిట్‌మెంట్‌తో అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు.

## మీర్జాపురం రాణి కృష్ణవేణి

### అరుదైన భగీరథ ప్రయత్నం

శకపురుషుడు, తారకరామం, నాగలాదేవి, మీర్జాపురం రాణి కృష్ణవేణి లాంటి పరిశోధనాత్మక గ్రంథాలను రచించిన భగీరథ డాక్టరేటుకు అర్హుడు, నేను యూనివర్సిటీ లో ఉంటే డాక్టరేట్ ఇప్పించేవాడిని అని తెలుగు సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పరుచూరి గోపాలకృష్ణ చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ రచించిన మీర్జాపురం రాణి కృష్ణవేణి పుస్తక పరిచయ కార్యక్రమం గురువారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా వచ్చిన గోపాల కృష్ణ మాట్లాడుతూ..




ఎన్. టి. రామారావు గారిని తెలుగు సినిమా రంగానికి పరిచయం చేసిన కృష్ణవేణమ్మ అంటే నాకు ఎంతో గౌరవం, అలాంటి కృష్ణవేణమ్మ జీవిత చరిత్రను వెలువరించిన భగీరథను, నిర్మాత అనురాధాదేవిని నేను మన సారా అభినందిస్తున్నా అని చెప్పారు గోపాలకృష్ణ.

## కిల్లర్ నుంచి పవర్ ఫుల్ విలన్ మనీష్ గిలాడ

జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా కిల్లర్. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్‌రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను



ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్‌పై పూర్వాజ్, పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సినిమా నుంచి ఈ రోజు విలన్ క్యారెక్టర్‌లో టాలెంటెడ్ యాక్టర్ మనీష్ గిలాడను పరిచయం చేశారు. ప్రతినాయకుడిగా మనీష్ గిలాడ పవర్ ఫుల్ లుక్ లో ఆకట్టుకుంటున్నారు.

## ఫిబ్రవరి 27న థ్రిల్లర్ 'మృత్యుంజయ్'

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన తాజా చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. రమ్య గున్నం సమర్పణలో లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ మూవీ 'సామజవరగమన' మూవీ తర్వాత శ్రీవిష్ణు, రేబా జాన్ జంటగా నటిస్తున్నారు. 'మృత్యుంజయ్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 27న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. పోస్టర్‌ను గమనిస్తే..పేపర్లతో నిండిన రోడ్డుపై నిలబడిన శ్రీవిష్ణుని గమనించవచ్చు. ఈ విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. పక్కా ప్రమోషన్స్, ఉత్కంఠతభరితమైన కథాంశంతో 'మృత్యుంజయ్' మూవీ ప్రేక్షకులను మెప్పించేలా రూపొందుతోంది. హీరో శ్రీవిష్ణు స్టైల్లో ఆసక్తికరమైన థ్రిల్లర్ మూవీగా మృత్యుంజయ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా కాల భైరవ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. మనీషా ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.



## ఇండస్ట్రీ రీజినల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన మెగాస్టార్

# మన శంకరవర ప్రసాద్ గారు

సంక్రాంతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు బాక్సాఫీస్ సంచలనంగా మారింది. ఈ చిత్రం థియేటర్లలో విజయవంతంగా 25 రోజులు పూర్తి చేసుకుని, అన్ని ప్రాంతాలలోనూ అద్భుతంగా కొనసాగుతోంది. ఈ చిత్రం ఇప్పటికే ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు, ఈ చిత్రంలోని వినోదం, భావోద్వేగం, చిరంజీవి మాగ్నటిక్ పెర్ఫార్మెన్స్ కోసం థియేటర్లకు పోటెత్తుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో నాల్గవ వారంలో కూడా తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 375 కోట్ల మార్కును దాటిన ఈ చిత్రం ఇప్పుడు ఆల్-టైమ్ రీజినల్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచి, అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూనే ఉంది. ఇది చిరంజీవి, అనిల్ రావిపూడి ఇద్దరికీ అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ముఖ్యంగా, ఇది బుక్‌మైషోలో అత్యధిక టిక్కెట్ల అమ్మకాలతో కొత్త రీజినల్ రికార్డును కూడా నెలకొల్పింది. విదేశాలలో 3.5 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువలో ఉంది. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటించిన చిత్రం మరో మైలురాయిని చేరుకోవడానికి సిద్ధమౌతోంది. 400 కోట్ల మార్కును చేరుకునే దిశగా దూసుకుపోతోంది.





## ప్రేక్షకుల డబ్బుకి, సమయానికి, విజ్ఞతకి పెద్ద పీఠ వేసేలా 'యుఫోరియా'

భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'యుఫోరియా'. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో గురువారం గ్రాండ్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో.. సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ .. '1992లో 'లాఠీ' చిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇది నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. ఓ మంచి కథను, కొత్త కథను మరింత కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాను. నేను ప్రేక్షకుల దేవుళ్లని నమ్ముతాను. నేను వారి టైంకి, డబ్బుకి, విజ్ఞతకి విలువ ఇస్తాను. నేను వాటిని దృష్టిలో పెట్టుకునే ఈ 'యుఫోరియా' మూవీని తెరకెక్కించాను. నేను ప్రేక్షకుల డబ్బుని, సమయాన్ని వృథా చేయను. ప్రేక్షకుల విజ్ఞతకి పెద్ద పీఠ వేసేలా ఈ మూవీని రూపొందించాను. 'యుఫోరియా' ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. సినిమా చూసిన వారంతా కూడా 'ఏంటండి.. అంత డబ్బులు పెట్టేశారు.. ఇలాంటి కథను ఇంత గొప్పగా, ఇంత భారీ బడ్జెట్‌తో, కొత్త వారితో చేయడం అంటే మామూలు విషయం కాదు' అని అన్నారు. ఇదొక ఫ్యామిలీ ప్రొడక్ట్‌లా తీశారని చాలా మంది మెచ్చుకున్నారు. ఈ కథకు సారా అర్జున్ ఆత్మ. ఆమె ఒప్పుకుంటేనే మూవీ తీయాలని అనుకున్నాను. సినిమా చూశాక ఆ విషయం ఆడియెన్స్‌కి అర్థం అవుతుంది. ఈ సినిమాకి భూమిక బ్యాక్ బోన్. ఆమె చాలా స్ట్రాంగ్ పర్సన్. కానీ ఆమె ఇలా ఎమోషనల్ అవ్వడం ఇదే మొదటిసారి. ఆమెను నేను ఇలా చూడటం కూడా ఇదే మొదటిసారి. వింధ్య వేములపల్లి పాత్రలో ఆమె జీవించారు. విఘ్నేశ్ ఈ సినిమాకి బ్రెయిన్ లాంటివాడు. ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టేలా ఈ మూవీ ఉందని చూసిన వారంతా ప్రశంసించారు. పృథ్వీ సైతం పాత్రకు తగ్గట్టుగా అద్భుతంగా నటించాడు. స్పాయిల్ కిడ్స్‌ని చూపించేలా రూపొందించిన పాత్రలో లిఖిత గొప్పగా నటించారు. అడాల్‌సెన్స్, పేరెంటింగ్, సోషల్ ఇంపాక్ట్ అనే అంశాలతోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. నా మేధస్సుని ఉపయోగించి కాకుండా ఓ సాధారణ వ్యక్తిలా సమాజాన్ని చూసిన వ్యక్తిగా ఈ మూవీని తీశాను. తెలుగు టైటిల్ పెట్టనందుకు నన్ను క్షమించండి. సినిమా చూసిన తరువాత 'యుఫోరియా' టైటిల్ కరెక్ట్‌గా సెట్ అయిందని అంటారంతా. సమాజంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఈ కథను అల్లుకున్నాను. ప్రవీణ్ కెమెరా వర్క్ చాలా కొత్తగా ఉంటుంది. కాళ భైరవ బీజీఎం అదిరిపోతుంది. తండ్రికి తగ్గ తనయుడు అని కాళ భైరవ నిరూపించుకుంటాడు. టీం అంతా కూడా ప్రాణం పెట్టి పని చేసింది. 'యుఫోరియా'కి పని చేసిన వారందరికీ మంచి పేరు వస్తుంది. మేం కుటుంబ సమేతంగా ఈ మూవీని నిర్మించాం. ఈ చిత్రాన్ని యూత్, పేరెంట్స్ ఇలా అందరూ వీక్షిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

## శ్రీ చిదంబరం గారు బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను

శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, కథానాయకుడు ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్.ఎమ్. కీరవాణి మాట్లాడుతూ యంగ్ బ్లడ్ అంతా ఎంతో ఉత్సాహంతో చేసిన సినిమా ఇది. ఈ




సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. అందరూ పుడుతూనే సెలబ్రెటీలు అవ్వరు. ఎవరికైనా ఇలాంటి అనుభవాలు ఉంటాయి. నేను ఇండస్ట్రీలోకి ప్లేబ్యాక్ సింగర్ అవ్వాలని వచ్చాను. కానీ కొద్ది రోజులోనే అది కష్టమని తెలిసిపోయి సంగీత దర్శకుడిగా కొత్త ఉపాధి వెతుక్కున్నాను. అయితే ఇన్ని సంవత్సరాల తరువాత సంగీత దర్శకత్వం నా బ్రెడ్ అండ్ బటర్ అయితే సింగర్‌గా పాడటం అనేది నా హాబిగా మారిపోయింది.శ్రీ చిదంబరంలో నేను పాడిన పాటను నా చెల్లెలు రోజు సుప్రభాతంలా వింటుండేది. నేను దర్శకుడికి ఫోన్ చేయించి అభినందనలు చెప్పించాను. ఈ సినిమాలో పాట పాడినందుకు సంతోషంగా ఉంది. ఈ సినిమాతో అందరికి విజయం అందించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## మైత్రి మూవీస్ ద్వారా ఫిబ్రవరి 6న సుమతీ శతకం



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సుమతీ శతకం విడుదలకు సిద్ధమైంది. సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎం.ఎం. నాయుడు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి అంచనాలు ఉన్నాయి. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ ఇంకా పాటలకు మంచి స్పందన లభించింది. పాటల్లో అమర్దీప్ వేసిన స్టెప్పులకు ప్రేక్షకుల నుండి మంచి అభినందనలు లభించాయి. సుభాష్ ఆనంద్ సంగీతం పాటలకు మరింత ప్రాముఖ్యతను పెంచింది. రాయలసీమ ప్రాంతంలో ఇప్పటికే ప్రమోషన్స్ టూర్ లో చక్కటి స్పందన తెచ్చుకుంది సుమతి శతకం చిత్ర బృందం. అందరికీ అందుబాటు ధరలలో టికెట్లు ఉంటాయని తెలుపుతూ విడుదల తేదీ దగ్గరవుతున్న ఈ సమయంలో చిత్ర బృందం మీడియా వాడుతూ ఇంటరాక్ట్ అవుతూ ఇటీవలే ఒక ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. హీరో అమర్దీప్ చౌదరి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఒక సామాన్య స్థాయి నుండి మొదలై ఎన్నో సంవత్సరాలు కష్టపడి ఈరోజు ఇక్కడ వరకు వచ్చాను. నాకు వచ్చిన ప్రతి అవకాశం ఉపయోగించుకుంటూ ఇప్పుడు ఎంతో మహత్తరమైన అవకాశం సుమతీ శతకం ద్వారా మీ ముందుకు వచ్చాను. ఒక్క ఛాన్స్, ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. నన్ను నేను నిరూపించుకుంటాను. నాకు ఈ సినిమాతోనే మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాతో మీ అందరికీ మా దర్శక నిర్మాతలు గురించి చెప్పాలి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044